19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

మంగళవారం 30 డిసెంబరు 2025 | పేజీలు 8

# మార్కాపురం జిల్లా లాంఛనమే..!

రాయలసీమకు తూర్పు ద్వారంగా ఉన్న పశ్చిమ ప్రకాశం అభివృద్ధి కోసం మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తూ క్యాబినెట్ లో మంత్రివర్గం ఆమోద ముద్ర వేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. మార్కాపురాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఎప్పటి నుంచో ప్రజలు, నాయకుల నుంచి డిమాండ్ ఉంది. అయితే ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం మార్కాపురంను కొత్త జిల్లాగా ప్రకటించింది. దీంతో జిల్లా వల్ల కలిగే ప్రయోజనాలపై చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తయితే ఈ ప్రాంతం రూపురేఖలు మారతాయని ఆశాభావం వ్యక్తమవుతోంది. కొత్త సంవత్సరం జనవరి 1 నుంచి మార్కాపురం కేంద్రంగా పాలన ప్రారంభం అవుతుందనేది సమాచారం.



**జనవరి 1 నుంచి కార్యకలాపాలు - అన్వేషణలో ప్రభుత్వ కార్యాలయాలు**

**కలెక్టర్, ఎస్పీ, కార్యాలయాలే కీలకం**

**ఇవాళ, రేపట్లో కార్యాలయాలు ఫైనల్ చేసే దిశగా అధికారులు**

**అద్దంకి, కందుకూరు తిరిగి ప్రకాశం జిల్లాలోకి**

సూర్య ప్రతినిధి, ఒంగోలు

ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం మార్కాపురం జిల్లా. భౌగోళికంగా చాలా దూరంగా ఉన్న కలెక్టరేట్ కార్యాలయా లకు వెళ్లడం ఇక్కడి ప్రజలకు పెద్ద భారంగా ఉండేది. పశ్చిమ ప్రకాశం ప్రజలకు మెరుగైన పాలన అందించాలనే లక్ష్యంతోనే మార్కాపురం జిల్లా ఏర్పాటు అవుతోంది. యర్రగొండ పాలెం, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సుమారు 11.42 లక్షలతో ఈ జిల్లా ఏర్పడు తుంది. మార్కాపురం చారిత్రక, ఆధ్యా త్మిక ప్రాధాన్యత కలిగిన ప్రాంతం, ముఖ్యంగా చెన్నకేశవస్వామి గుడి, పలకల తయారీ పరిశ్రమలకు ప్రసిద్ధి చెందింది. పూర్వం కర్నూలు జిల్లాలో భాగంగా, రాయలసీమకు తూర్పు ద్వారంగా ఉండేది. ఇక్కడ శ్రీకృష్ణ దేవ రాయలు నిర్మించిన చెన్నకేశవ స్వామి ఆలయం తెలుగు రాష్ట్రాల్లో రెండో అతిపెద్ద గోపురంగా ప్రసిద్ధి చెందింది. అంతేకాదు,

మిగతా 6లో



# రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం

**ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని రైతుల సమస్యల పరిష్కారం మరియు గ్రామాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి, స్పష్టం చేశారు. తర్లుపాడు మండలం గాను గపెంట, పోతల పాడు గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వ హించిన 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అభి వృద్ధి పనుల ప్రారంభం పోతల పాడు గ్రామంలో సుమారు 15 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే కందులరిబ్బన్, కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, అదనంగా సైడ్ డ్రైన్స్ నిర్మాణానికి 10 లక్షలరూపాయలు మంజూర య్యాయని ప్రకటించారు. అనంత రం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈప్రాంత ప్రజల దశాబ్దాల కల అయిన వెలుగొండ ప్రాజెక్టును త్వరలోనే పూర్తిచేసి, ప్రతిఎకరాకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, సంక్షేమ పథకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఫుడ్ ప్రాసె సింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీల గురించి వివరించారు. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే తృణ ధన్యాల సాగును పెంచాలని, తద్వారా

మిగతా 6లో

# పోలీస్ సేవలు ప్రజలకు చేరువ కావాలి

- కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి
- చట్టాలు పక్కాగా అమలయ్యేలా జబాబుదారీతనంతో ముందుకెళ్లాలి
- జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు
- జిల్లా పోలీసు అధికారులతో వార్షిక నేర సమీక్షా సమావేశం
- ఈ ఏడాదిలో కేసులుతగ్గించగలిగాం, నేరాలను అదుపు చేశాం
- రానున్న రోజుల్లో పక్కా ప్రణాళికలతో నేరాల కట్టడికి చర్యలు చేపట్టాలి
- జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు






ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజల్లో విశ్వాసం పెరిగే విధంగా మెరుగైన పోలీసు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు సూచించారు. సోమవారం జిల్లాలోని పోలీసు అధికారులతో ఒంగోలు సమీపంలోని రైజ్ కాలేజీలో వార్షిక నేర సమీక్షా సమావేశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, 7వ అదనపు జిల్లా, సెషన్స్ కోర్ట్ జడ్జి టి.రాజా వెంకటాద్రి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్

మిగతా 6లో



# పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలి

8 లో...

ఎమ్మెల్యే దామచర్లను కలిసిన జిల్లా కమిటీలో నియమితులైన నూతన సభ్యులు

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# టిడిపి కుటుంబాలకు పరామర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడులో ఇటీవల కన్నుమూసిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం పరామర్శించారు. ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ దార్ల మల్లికార్జున ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఎమ్మెల్యే మల్లికార్జున ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. మల్లికార్జున కుటుంబ సభ్యులను ఓదార్చి,ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మల్లికార్జున అకాల మరణం పార్టీకి తీరని లోటని పార్టీకి ఆయన ఎంతో సేవ చేశారని ఎమ్మెల్యే కొనియాడారు. మరో నాయకుడు చింతల సింగయ్య మాతృమూర్తి రాములమ్మ ఇటీవల మరణించగా, ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి సింగయ్యను పరామర్శించారు. టిడిపి కార్యకర్త బొందు వెంకటరమణ ఇటీవల చనిపోగా, ఆయన భార్య పద్మ,ఇతర కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ టిడిపి అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, పార్టీ నాయకులు అంచుపోగు వాసు, తొట్టెంపూడి మాల్యాద్రి, దాసరి వెంకటరావు సన్నిబోయిన ప్రభావతమ్మ, దార్ల యలమందమ్మ, ఎస్కే బాబు ఖాదర్ బాషా, పసుపులేటి రాము ఇతర నాయకులు పాల్గొన్నారు.





## రైతులకు తక్షణ నష్టపరిహారం ఇవ్వాలి

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల ఆర్టీవో కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో, మెంతా తుఫాను వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని ఆర్టీవోకు వినతిపత్రం సమర్పించారు. బోయినవారిపాలెం, ఈపురుపాలెం, విజయనగర్ కాలనీ, చీరాల చిట్టివాద, చీరాల నగర్, వేటపాలెం, పందిర్లపల్లి మాగాణి ప్రాంతాల్లో వరి పంట పూర్తి గా నష్టపోయిందని తెలిపారు. రెండు నెలలు గడిచినా ప్రభుత్వం పరి హారం ఇవ్వకపోవడం బాధాకరమని, వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆందో ళన కార్యక్రమాలు చేపడతామని చీరాల వైఎస్ఆర్ రైతు విభాగాధ్యక్షులు కావూరి రమణారెడ్డి హెచ్చరించారు. దేవ సహాయం రైతులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

కారంచేడు, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతి సోమవారం తహసిల్దార్ కార్యాలయం నందు గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కారంచేడు మండల తహసిల్దార్ నాగరాజు తెలిపారు .ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం నందు అధికారులతో సమావేశం నిర్వహించి గ్రీవెన్స్ డే లో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో సర్వే నిమిత్తం 1 అర్జీ వచ్చినట్లు తెలిపారు. మండలంలోని ప్రజలందరూ గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నేతాజీ ఏవో నాగరాజు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



## రోటరీ ఆధ్వర్యంలో 216 వ నేత్రదానం

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ దగ్గర నివాసముండే చుండూరి సూర్య నారాయణ (70) మరణించారు. మృతుని కుటుంబ సభ్యుల ఆమోదంతో, రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో పెదకాకాని శంకర కంటి అస్పత్రి డాక్టర్ శృతిక బృందం వచ్చి మృతుని కార్నియాలు సేకరించి శంకర కంటి హాస్పిటల్ కి తరలించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అవయవదాన డైరెక్టర్, ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ చుండూరి మురళీ సుధాకరరావు, కార్యదర్శి అలహరి హరిబాబు, పూర్వ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు, చప్పిడి వీరయ్య, మలాది శ్రీనివాసరావు, గూడా లక్ష్మీ రెడ్డి , షేక్ మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు. నేత్ర దానానికి అంగీకారం తెలిపిన మ ృతుని కుటుంబ సభ్యులకు రోటరీ కార్యదర్శి హరిప్రసాద్ అభినందనలు తెలిపారు.



## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని తెల్లగట్ల గ్రామంలోని యేసుకృపా ప్రార్థన మందిరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. పాస్టర్ బంకా అబ్రహాము ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రెవరెండ్ రావూరి ఆనందరావు, గాస్పల్ సింగర్ బంకా జాషువ ప్రత్యేక అతిథులుగా పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పాస్టర్ పేరయ్య, పాస్టర్ గాలెయ్య, లక్ష్మయ్య, అహరోను, ఇస్సాకు, వెంకటేశ్వర్లు, యేసుదాసు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శ్రీతిరుమల.. తిరుపతి దేవస్థానములు,దాస సాహిత్య ప్రాజెక్టు వారి సౌజన్యంతో శ్రీ పద్మావతి శ్రీనివాస భజన మండలి 26వ వార్షికోత్సవం సందర్భంగా ,శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజ లో తూనుగుంట్ల సందీప్..శాలిని, తూను గుంట్ల నారాయణ సన్నిహిత్..రేణుకా దేవి, తూనుగుంట్ల సాయి వివేక్..సాయి లక్ష్మీ శిరీష, తూను గుంట్ల వరుణ్ గణేష్..రమ్యశ్రీ దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు.పూజా కార్యక్రమాన్ని వైఖానస, ఆగమ, వర,ప్రవర శ్రీమాన్ దీవి నాగ శేషు వారి బృందం పూజలను జరిపించారు.అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు విచ్చేసి ఈకార్యక్రమంను జయప్రదం చేశారు.ఈ కార్యక్రమాలను భజన మండలి వ్యవస్థాపకురాలు తూనుగుంట్ల చాముండేశ్వరి, ఆర్గనైజర్ కోట సంధ్యారాణి తదితర సభ్యులు పర్యవేక్షించారు.అనంతరం దేవస్థానం ఆవరణలో సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.



## రెడ్డి సేవా మిత్ర క్యాలెండర్ ఆవిష్కరణ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: గ్రామాలలోని పేదలకు నిర్వహిస్తున్న రెడ్డి సేవా మిత్ర సేవా కార్యక్రమాలు అభినందనీయమని శ్రీరామరెడ్డి విద్యా సంస్థల అధినేత మోదుగుల బసవపున్నారెడ్డి అన్నారు.కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి గృహం వద్ద రెడ్డి సేవా మిత్ర 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బసవపున్నారెడ్డి, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది కళ్లెం హరినాథరెడ్డి తదితరులు మాట్లాడుతూ సమాజానికి మానవ సేవే సార్థకత చేకూర్చుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నంగు గోవర్ధన రెడ్డి,పగడం వీరాస్వామిరెడ్డి, పుట్టా అదిశేషారెడ్డి,పి.చంద్రశేఖర్ రెడ్డి,శివారెడ్డి, సర్పంచ్ లు నాగంజనేయులు, అట్ల అయ్యప్ప రెడ్డి, పులుగు మునిరెడ్డి, చీరాల శ్రీనివాసరెడ్డి, కావూరి శ్రీనివాసరెడ్డి ,అట్ల హరిబాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అన్నం పల్లె సర్పంచ్‌ని కలిసిన పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి



రాచర్ల, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా రాచర్ల మండలం అన్నంపల్లె సర్పంచ్ సిరిగిరి రమేష్‌ని వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి కలిశారు. ఇటీవల తనకు రావాల్సిన బిల్లులను ఇవ్వకపోవడంతో రాచర్ల ఎంపీడీవో కార్యాలయం వద్ద సిరిగిరి రమేష్ కార్యకర్తలతో కలిసి నిరసన తెలుపుతుండగా పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. ఈ విషయం పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి దృష్టికి రావడంతో రాచర్ల మండలంలోని అన్నం పల్లె గ్రామానికి వెళ్లి సర్పంచ్ సిరిగిరి రమేష్‌ని కలిసి వారికి ధైర్యం చెప్పారు. భయపడవలసిన అవసరం లేదని మాజీ సీఎం జగనన్న ఆదేశాల మేరకు, ప్రతి కార్యకర్తకు అండగా ఎల్లప్పుడూ ఉంటామని తెలిపారు. కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్సిపి కార్యకర్తల మీద అన్యాయంగా కేసులు పెడుతూ వారిని వేధిస్తున్నారని. ప్రతి కార్యకర్త పోరాటానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాల నేపథ్యం యువకుడు మృతి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: కుటుంబ కలహాల నేపథ్యంలో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని రామసముద్రం ఎస్సీ కాలనీలో చోటు చేసుకుంది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కోట ప్రసన్న 24 కు అతని కుటుంబ సభ్యులకు వివాదం జరిగింది. దీనితో మనస్తాపానికి గురైన ప్రసన్న ఇంట్లోకి వెళ్ళి ఫ్యాన్ కు ఊరి వేసుకున్నాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు కొన ఊపిరితో వున్న ప్రసన్నను గ్రామస్థుల సహకారంతో వై.పాలెం ప్రభుత్వం వైద్యశాలకు తరలించారు. అక్కడి డాక్టర్లు అప్పటికే మ ృతి చెందినట్లు నిర్ధారించారు. కుటుంబ సభ్యుల ఇచిన పిర్యాదు మేరకు త్రిపురాంతకం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం పోస్టు మార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## మార్కాపురం జిల్లా ఆమోదం చారిత్రాత్మక నిర్ణయం



మార్కాపురం, మేజర్‌న్యూస్: దశాబ్దాలుగా ప్రజల కలగా ఉన్న మార్కాపురం జిల్లాను సాకారం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, కూటమి ప్రభుత్వానికి బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం జరిగిన కేబినెట్ భేటీలో మార్కాపురం నూతన జిల్లా ప్రతిపాదనకు ఆమోదం తెలపడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. పశ్చిమ ప్రకాశం ప్రాంతాన్ని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలన్న ప్రజల ఆకాంక్షను గత వైసీపీ ప్రభుత్వం విస్మరించిందని డా.ఏలూరి గుర్తుచేశారు. ఇకపై మార్కాపురం జిల్లా ఏర్పాటుతో పెద్దఎత్తున పరిశ్రమలు, పెట్టుబడులు రానున్నాయని, కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలు ఏర్పడి యువతకు మెరుగైన అవకాశాలు లభిస్తా యని తెలిపారు. ఈ సందర్భ ంగా మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయ ణరెడ్డి, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసిం హారెడ్డి, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిలకు డాక్టర్ ఏలూరి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మార్కాపురం జిల్లా ఏర్పాటులో వారి పాత్ర మరువలేనిదని, ముఖ్యంగా కందుల నారాయణరెడ్డి నిరంతర కృషి ప్రశంసనీయమని అన్నారు.

## ఐలవరం వద్ద రోడ్డు ప్రమాదం

భట్టిప్రోలు, మేజర్ న్యూస్: మండలంలోని ఐలవరం-కనగాల మధ్య 216వ జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భట్టిప్రోలు ఎస్ ఐ ఎమ్ శివయ్య తెలిపిన వివరాల ప్రకారం ఐలవరం గ్రామానికి చెందిన వీరంకి సాంబశివరావు(75)తండ్రి రామయ్య రాత్రి భోజనం ముగించుకుని జాతీయ రహదారిపైకి రాగా వెనుక వైపు నుంచి ఏ పి 39 జి 3416 నంబర్ గల ద్విచక్ర వాహన దారుడు వేగంగా వచ్చి సాంబశివరావు ని ఢీ కొట్టాడు.దీంతో సాంబశివరావుకి నుదుటిపైన,ఎడమ కాలు కి రక్తస్రావం జరిగింది. దీంతో సాంబశివరావు అక్కడికక్కడే మృతిచెందాదాని శివయ్య తెలిపారు.మృతదేహానికి పంచనామా నిర్వహించి రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు సోమవారం సాయంత్రం తెలిపారు.




## ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తాళ్లూరు గ్రామానికి చెందిన ఐ.వరలక్ష్మికి రూ.80వేలు, కోట కోటేశ్వరమ్మకు రూ.35వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును దర్శి నియోజకవర్గం ఇంచార్జీ గొట్టిపాటి లక్ష్మీ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వర రెడ్డి, తాళ్లూరు గ్రామ యువ నాయకులు ఐ.శ్రీనివాస్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జీ రాచకొండ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.




## పూర్వవిద్యార్థి చదువు సామగ్రి బహుకరణ

పి.సి.పల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని గుంటుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని కుమారి మధువని పదవ తరగతి చదువుతున్న 71మంది విద్యార్థులకు సోమవారం చదువు సామగ్రిని అందజేశారు. గుంటుపల్లి పాఠశాలలోనే విద్యాభ్యాసం పూర్తి చేసిన మధువని న్యాయ విద్యను పూర్తి చేసి ఉన్నత స్థాయి పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంది. తాను చదువుకున్న పాఠశాల పట్ల ఉన్న కృతజ్ఞత భావంతో విద్యార్థుల చదువుకు తోడ్పాటు అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టడం ప్రశంసనీయంగా నిలిచింది. ఈ సందర్భంగా మధువని మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు అందరూ కష్టపడి పరీక్షలు రాసి ఉత్తీర్ణులు కావాలన్నారు. జీవితంలో లక్ష్యాన్ని సాధించాలంటే శ్రమ తప్పదన్నారు. మధ్యస్థ విద్యలో గణితం భౌతికశాస్త్రం, జీవ శాస్త్ర విభాగాలే కాకుండా అనేక విద్యా మార్గాలు ఉన్నాయన్నారు. వాటిని మీరు అందరూ సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు. పూర్వ విద్యార్థిని మధువనిని ఉపాధ్యాయులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి భవిష్యత్తులో ఆమె మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆశీర్వదించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతులూ రయ్య, ఉపాధ్యాయులు జి.నరసింహారెడ్డి, కె.సత్యనారా యణ, పివి. రమణయ్య, బోడా భాస్కరరావు పాల్గొన్నారు.

## భూముల రీ సర్వేతో సమస్యలకు శాశ్వత పరిష్కారం

### డిప్యూటీ తాసిల్దార్ ప్రహర్ష




బల్లికురవ, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంత ప్రజల భూవివాదాల పరిష్కారానికి రీసర్వేతో ముగింపు పలికేందు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు పోతుందని డిప్యూటీ తాసిల్దార్ ప్రహర్ష అన్నారు. సోమవారం మండలంలోని ఉప్పుమాగులూరులో జరిగిన రీ సర్వే ర్యాలీ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. అనంతరం జరిగిన గ్రామసభలో మాట్లాడుతూ భూముల రిసర్వేకు రైతులంతా తమ వంతు సహకారం అందజేయాలని కోరారు. రీసర్వే జరిగే సమయంలో సంబంధిత భూముల రైతులు అందుబాటులో ఉంటూ సర్వే పారదర్శకంగా కొనసాగేందుకు సహకారం అందజేయాలన్నారు.సుదీర్ఘ కాలంగా నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి భూముల రీ సర్వే దోహదం చేస్తుందని, రైతుల సహకారంతో సర్వే మరింత పారదర్శకంగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ దేవినేని నరేంద్ర, తెదేపా నాయకులు దేవినేని వేణుబాబు, ఆర్ఐ పోతురాజు, వీఆర్వో అశోక్, సచివాలయ సిబ్బంది, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఖోఖో క్రీడాకారులకు చీమకుర్తి లయన్స్ క్లబ్ చేయూత

చీమకుర్తి, మేజర్‌న్యూస్: జాతీయస్థాయి 44వ ఖో ఖో పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు చీమకుర్తి లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ బి జవహర్, క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈనెల 31వ తేదీ నుండి జనవరి 4వ తేదీ వరకు బెంగళూరులో జరిగే జాతీయస్థాయి ఖో ఖో పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున బాలబాలికలు పాల్గొంటారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఖో ఖో ప్రధాన కార్యదర్శి కరిచేటి హనుమంతరావు, విద్యా కమిటీ చైర్మన్ చలువాది రమేష్, లయన్స్ క్లబ్ కార్యదర్శి అంజిరెడ్డి, సీనియర్ ఖోఖో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు అందుబాటులోకి శ్రీగిరి మెట్ల మార్గం



ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి కొండపైకి భక్తులతో పాటు స్థానికులు సులభంగా చేరుకునేందుకు వీలుగా గతంలో నిర్మించిన మెట్ల మార్గం చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్రంగా మారి భక్తులు ఆ మార్గంలో వెళ్లలేని పరిస్థితి ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కె వెంకటేశ్వర రావు దృష్టికి రావడంతో ఆయన మెట్ల మార్గాన్ని వెంటనే శుభ్రపరిచి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ ఆదేశాలతో నగరపాలక సంస్థ అధికారులు సిబ్బంది సోమవారం మెట్ల మార్గాన్ని శుభ్ర పరచడంతో పాటు అవసరమైన మరమ్మతులను నిర్వహించి వినియోగంలోకి తీసుకు వచ్చారు,పరిసరాలను శుభ్ర పరిచారు, దీనితో భక్తులతో పాటు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భక్తులకు స్థానికులకు ఎంతో కీలకమైన మెట్ల మార్గాన్ని వినియోగంలోకి తీసుకువచ్చే కార్య క్రమానికి శ్రీకారం చుట్టిన ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావుతో పాటు సంబంధిత అధికారులకు సిబ్బందికి శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలాదేవి, కార్యనిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తల మండలి ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం వైకుంఠ ఏకాదశి ముక్కోటి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు సులభంగా శ్రీగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకునేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి తెలిపారు. మంగళ వారం ఉదయం 5 గంటల నుంచి భక్తులు ఉత్తర ద్వారం గుండా శ్రీవారిని దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. అలాగే భక్తులు తక్కువ సమయంలో శ్రీవారిని దర్శించుకునేందుకు శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు శీఘ్ర దర్శన టోకెన్లను ముందస్తుగా భక్తులకు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు, శ్రీవారి శీఘ్ర దర్శనం టోకెన్లకు భక్తులనుండి చక్కటి ప్రతిస్పందనలభించినట్లు తెలిపారు.

# శ్రీవారి సన్నిధిలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



పీసీపల్లి, మేజర్‌న్యూస్: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని కనిగిరి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ దర్శనంలో కర్ణాటక రాష్ట్ర గనుల శాఖ మంత్రి ఎస్ఎస్ మల్లికార్జున్, దవణగెరె ఎంపీ డాక్టర్ ప్రభ మల్లికార్జున్ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. వేకువజామున శ్రీవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నేతలు వేదపండితుల ఆశీర్వచనం స్వీకరించారు. రాష్ట్రాల అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం స్వామివారి కృప ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ శ్రీవారి ఆశీస్సులతో ప్రజలందరికీ మేలు జరగాలి అని అన్నారు.

# జోనల్ లెవెల్ ఎవరెస్ట్ బేస్ క్యాంపు ప్రారంభం



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ అనిల్ కుమార్ దాసరి ఆధ్వర్యంలో జోనల్ లెవెల్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌కు ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ఆటల పోటీలు స్క్రీనింగ్ క్యాంపును నిర్వహించారు. ఈ ఆటల పోటీల క్యాంపులో బాపట్ల నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన సిడబ్ల్యూ ఎస్ఎన్ క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరికి 100, 400,800 మీటర్ల పరుగు పందెం లాంగ్ జంప్, షార్ట్ పుట్ క్రీడలు జరిగాయి. 9మంది సిడబ్ల్యూ ఎస్ఎన్ విద్యార్థులను సెలెక్ట్ చేసి కేంద్ర కార్యాలయానికి పంపడం జరిగింది. మొదటగా 100మీటర్ల పరుగు పందెంతో మొదలు పెట్టారు. ఈ పోటీని అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ దాసరి జెండా ఊపి ప్రారంభించారు. తదనంతరం నిర్వహించిన సభలో అనిల్ కుమార్ దాసరి మాట్లాడుతూ ఇక్కడ పాల్గొన్న క్రీడాకారులందరూ యోధుల్లాంటివారు అనే వీళ్ళందర్నీ చూస్తే చాలా సంతోషంగా ఉందనే చెబుతూ వాళ్ళ గెలుపుకై ఏం చేయాలన్న సమగ్ర శిక్ష తరపున చేస్తాను అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం నెల్లూరు బాపట్ల జిల్లాల సహిత విద్య సమన్వయకర్తలు నాగేంద్ర నాయక్ ప్రసాదరావు, జ్యోత్స్నలు పాల్గొన్నారు. వీరితో పాటు స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్, ఐఆర్పిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మొత్తాన్ని కే. శంకర్ సమగ్ర శిక్ష స్పోర్ట్స్ కన్సల్టెంట్ పర్యవేక్షించారు.




## ఉత్తమ సేవలు అందించాలి:కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ సర్వీసులో ఉన్నవారు చిత్తశుద్ధితో విధులు నిర్వహించి ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని జిల్లాకలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. కారుణ్య నియామకం కోటాలో ఉద్యోగాలు పొందిన 8 మందికి, ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద పరిహారంలో భాగంగా ఉద్యోగాలు పొందిన ఇద్దరికి సోమవారం గ్రీవెన్స్ హాలులో ఆయన నియామక పత్రాలు అందించారు. ప్రభుత్వ సర్వీసులోకి వస్తున్నందుకు అభినందిస్తూ, విధుల నిర్వహణలో నైపుణ్యం పెంచుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నా భోజన పథకాన్ని పరిశీలించిన దామచర్ల సత్య



కొండేపి, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం రాష్ట్ర మారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మధ్యాహ్నా భోజన పథకాన్ని పరిశీలించారు. అనంతరం కళాశాలలోని వసతులు గురించి విద్యని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెంచి మంచిపేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యం.వెంకటేశ్వర్లు, సర్పంచ్ కొమ్ము సుశీల తదితరులు ఉన్నారు.

## నూతన సంవత్సరం మద్యం అమ్మకాలపై ఐద్వా నాయకుల వినతి

పీసీపల్లి,మేజర్‌న్యూస్:నూతన సంవత్సరం సందర్భంగా మద్యం షాపుల వేళలను సవరణ చేయాలని ఐద్వా జిల్లా నాయకులు స్టేషన్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా నాయకురాలు షమీ మాట్లాడుతూ ఈ నెల 30, 31, జనవరి 1న రాత్రి 7 గంటలకు షాపులు మూసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని సూచించారు. రాత్రి 7 గంటల తర్వాత తాగి రోడ్లపై విహారం చేస్తున్న వారి నుండి మహిళలు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. కొత్త సంవత్సరం సుఖసంతోషంతో ఉండాలంటే మద్యం అమ్మకాలను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కోటమ్మ, మస్తానమ్మ, ధనమ్మ, రమ్య పాల్గొన్నారు.

# విద్యుత్ మీటర్ రీడర్ల సమస్యలను పరిష్కరించాలి

### మీకోసంలో కలెక్టర్‌కు ఏఐటీయూసి బృందం వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: విద్యుత్‌సంస్థలో పని చేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్రసమితి పిలుపు ఒంగోలు నగరంలోని మల్లయ్య లింగం భవనం నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రకాశం భవనం వద్ద ధర్నా నిర్వహించి మీకోసంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమం ఏఐటీయూసీ నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నేడు విద్యుత్ సంస్థలో గృహాలకు వ్యాపార సంస్థలకు కూటమి ప్రభుత్వం స్మార్ట్‌మీటర్, సోలార్ విద్యుత్ తీసుకొని రావటం వల్ల 20 సంవత్సరాలుగా విద్యుత్ లీడర్లుగా పనిచేస్తున్న కార్మికుల ఉపాధి దెబ్బ తింటున్నదని వారి ఉపాధి దెబ్బతినకుండా ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న పోస్టులను వీరి విద్య అర్హతను బట్టి వీరికి ఇవ్వాలన్నారు. కాంట్రాక్టు విధానం రద్దు పరచి ట్రెజరీ ద్వారా బ్యాంకుల ద్వారా వేతనాలు ఇచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలపై భారాలు మోపే సిమ్ కార్డు సిస్టం స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కుంచాల సిద్దయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, నాగార్జున మీటర్స్ పాల్గొన్నారు.

# యోగ అద్భుతం.. అజరామరం: ఎమ్మెల్యే వేగేశన





బాపట్ల, మేజర్‌న్యూస్: యోగ విద్య ఒక అద్భుతమని, తరతరాలపాటు అజరామరంగా నిలిచి ఉంటుందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. గత మూడు రోజులుగా బాపట్ల జిల్లా జిల్లెల్లమూడి లో జరుగుతున్న జాతీయస్థాయి యోగాసన ఛాంపియన్షిప్ ముగింపు సభకు ముఖ్యఅతిథిగా సోమవారం బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శరీరాన్ని వివిధ యోగా ఆసనాల భంగిమలకు తగినట్లుగా ధనుస్సు వలె అత్యంత సులువుగా వంచుతూ యోగ అభ్యాసకులు చేసిన ప్రదర్శన అద్భుతంగా ఉందని కొనియాడారు. భారతీయతలో యోగా కూడా దేశంలోని వివిధ ప్రాంతాలలో వివిధ అలవాట్లు వివిధ జీవన శైలి, భిన్న సంస్కృతులు ఉన్న ప్రజలను ఒక వేదిక మీదకు తీసుకువచ్చిన మహత్తరశక్తి యోగ అని వ్యాఖ్యానించారు. జాతీయస్థాయిలో విజేతలుగా నిలిచిన వారు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పోటీలకు హాజరైన ప్రతి ఒక్కరూ తమ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. అబ్బురపరిచే రీతిలో, ఔరా అనిపించే స్థాయిలో వివిధ రాష్ట్రాలలోని విజేతలైన యోగ అభ్యాసకుల శాస్త్రీయ ఆసనాలను ప్రత్యేకించి కొనియాడారు. యోగాసనాల పట్ల ఆసక్తిని అనురక్తిని సమాజంలో పెంపొందించేందుకు యోగాసన ఛాంపియన్షిప్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగ పట్ల అపోహలను, అనుమానాలను తొలగించుకొని మంచి గురువు వద్ద శిక్షణ పొంది నిత్యం యోగ అభ్యాసం చేయాలని పిలుపునిచ్చారు. పశ్చిమ బెంగాల్ కు చెందిన యువతి అనీషా భౌమిక్ కు ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్ షిప్ ట్రోఫీను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ చేతుల మీదుగా అందజేశారు. మూడు రోజులపాటు పండుగ వాతావరణం లో యోగా ఛాంపియన్షిప్ 2025కు పోటీలకు ఆతిథ్యం ఇచ్చి ఆదరించిన జిల్లెల్లమూడి శ్రీ విశ్వజనని పరిషత్ యాజమాన్యాన్ని అభినందించారు. పరిషత్తు అందించిన సేవలు, సహాయ సహకారాలు ఎంతో ప్రశంసనీయమని దీనికి కారకులైన ప్రతి ఒక్కరినీ పేరుపేరునా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ యోగ ఫెడరేషన్ అధ్యక్షులు బ్రిడ్జ్ భూషణ్ పురోహిత్, ప్రధాన కార్యదర్శి మృణాల చక్రవర్తి, ఆంధ్రప్రదేశ్ స్టేట్ యోగ అసోసియేషన్ అధ్యక్షులు కూనకృష్ణ దేవరాయులు, చైర్మన్ కళ్ళం హరినాధ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అల్లాడి రవికుమార్, వివేక సర్వీస్ సొసైటీ కార్యదర్శి అంబటి మురళీ కృష్ణ , ప్రముఖ ఆడిటర్ చాపల సుబ్రహ్మణ్యం, అసోసియేషన్ కోఆర్డినేటర్ శ్రీమన్నారాయణ, సభ్యులు శీలం శ్రీనివాసరావు, యార్లగడ్డ లక్ష్మీనారాయణ రెడ్డి నాగరాజు, వీరభద్రయ్య , ఇమ్మడిశెట్టి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## భైరవకోన అభివృద్ధికి ట్రస్టుబోర్డు కృషిచేయాలి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: భక్తులకు పర్యాటకులకు ఇబ్బందులు లేకుండా అన్నివసతులు కల్పించి మెరుగైన సేవలు అందించి భైరవకోన అభివృద్ధికి కృషి చేయాలని ట్రస్టుబోర్డు చైర్మన్ ముప్పాళ్ల శ్యామసుందరరాజు,సభ్యులకు శాసనసభ్యులు, జిల్లాటీడీపీ అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సూచించారు. సోమవారం భైరవకోన ట్రస్టుబోర్డు ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ట్రస్టు బోర్డు చైర్మన్ ముప్పాళ్ల శ్యామసుందరరాజు, సభ్యులను సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దేవస్థానంలో అమ్మవారు స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం నూతనంగా ట్రస్టుబోర్డు



చైర్మనుగా ప్రమాణస్వీకారం చేసిన శ్యామ సుందరరాజు, ఇఓ వంశీకృష్ణారెడ్డి అధ్వర్యంలో అర్చకుల బృందం ఎమ్మెల్యేను దేవస్థానం శేషవస్త్రంతో సత్కరించి ఆశీర్వదించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న భైరవకోన ట్రస్టు బోర్డు సభ్యులు దేవస్థానం వచ్చు భక్తులకు వసతులు కల్పించి సేవలు అందించి భక్తుల పర్యాటకుల అభిమానాన్ని పొందాలని మంచిపేరు తీసుకురావాన్నారు. ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, చైర్మన్ ముప్పాళ్ల శ్యామసుం దరరాజు, ట్రస్టుబోర్డు సభ్యులు, పలువురు నాయకులు, అభిమానులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## నాచు మొక్కల పెంపకాన్ని విస్తారంగా చేపట్టాలి : కలెక్టర్



**సూర్యప్రతినిధి, బాపట్ల**

సముద్రంలో నాచు మొక్కల పెంపకం జిల్లాలో విస్తారంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కోరారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన మత్స్యశాఖ జిల్లా స్థాయి కమిటీ జరిగింది. మత్స్యకారులకు అదనపు ఆదాయం కల్పించే దిశగా ప్రభుత్వం నాచు మొక్కల పెంపకం ప్రాజెక్టును రాష్ట్రమంతా ప్రారంభిస్తోందని కలెక్టర్ చెప్పారు. తీర ప్రాంతాలలో మత్స్యకారులకు ఆదాయ వనరుగా మారుతుందన్నారు. దీంతో మత్స్యకారులకు అదనపు ఆదాయం లభిస్తుందన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద 40శాతం రాయితీ కేంద్రం నుంచి లభిస్తుందన్నారు. మిగిలిన 60శాతం నిధులను గ్రీన్ క్లైమేట్ ఫండ్, అప్పుడా ద్వారా లబ్ధిదారుడికి ఉచితంగా అందిస్తామని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 50 యూనిట్లు స్థాపించాలని లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. చిన్నగంజాం మండలం ఏటిమెగ గ్రామంలో లబ్ధి ఓదారులకు ఈ పథకాన్ని వర్తింపజేయడానికి అధికారికంగా ఆమోదిస్తున్నట్లు చెప్పారు. ఒక్కొక్కరికి రూ.16 వేలు నగదు ఇస్తామని తెలిపారు. మత్స్యకారులు తక్షణమే యూనిట్లు ఏర్పాటు చేసుకుని ఆదాయం పొందాలని ఆయన సూచించారు. మత్స్యశాఖ జిల్లా అధికారి గాలి దేవుడు,డీ ఆర్ డీ ఏ పీడీ లవన్న, కమిటీలోని వివిధశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సూర్య క్యాలెండర్ని ఆవిష్కరించిన ఎస్పీ ఉమామహేశ్వర్



**సూర్యప్రతినిధి, బాపట్ల**


నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ని ఘనంగా బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య దినపత్రిక ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకొస్తూ విశ్వసనీయతను సంపాదించుకుందని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే వార్తలతో పాటు సమాజ అభివృద్ధికి దోహదపడే సమాచారాన్ని అందిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేటి దినపత్రిక సూర్య బాపట్ల జిల్లా బ్యూరో ఇంచార్జ్ కాటి కమలాకర్ రావు, బాపట్ల విలేకరి ప్రభాకర్ రావు ,మరియదాస్ వేటపాలెం విలేకర్ తన్నీరు వెంకట శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## ఆమంచిని కలిసిన బోండా ఉమా

వేటపాలెం, మేజర్‌న్యూస్ : విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బోండా ఉమా సోమవారం వేటపాలెం మండలం పందిళ్ళపల్లి గ్రామంలో చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణ మోహన్‌ను ఆయన నివాసంలో స్నేహపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమంచి కృష్ణమోహన్ బోండా ఉమాకు ఆత్మీయ స్వాగతం పలికారు. బాపట్ల జిల్లాలో ఒక శుభకార్యానికి హాజరయ్యేందుకు వచ్చిన తాను, తనకు సన్నిహిత మిత్రుడైన ఆమంచి కృష్ణమోహన్‌ను కలవడానికి ప్రత్యేకంగా ఆయన నివాసానికి వచ్చినట్లు బోండా ఉమా తెలిపారు. ఈ భేటీలో ఇరు నాయకులు రాష్ట్ర రాజకీయ పరిణామాలు, ప్రజా సమస్యలు, ప్రాంత అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించుకున్నారు. ఈ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## నేడు వైకుంఠ(ముక్కోటి)ఏకాదశి



భట్టిప్రోలు మేజర్ న్యూస్: వైకుంఠ ఏకాదశి ముక్కోటి మహోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం వద్ద మంగళవారం వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు దేవస్థానం కమిటీ సభ్యులు సోమ వారం తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున 5 గంటల నుండి శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం నందు శ్రీ స్వామివారి వైకుంఠ ద్వార దర్శనం (ఉత్తర ద్వార దర్శనం) జరుగుతుందని వారు తెలిపారు. ఉదయం 10 గంటలకు సంక్షిప్త భగవద్గీత మరియు విష్ణుసహస్రనామ పారాయణ,అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానములు తిరుపతి దాస సాహిత్య ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి శ్రీనివాస భజన మండలి వారిచే భజన కార్యక్రమము జరుగుతుందని వారు తెలిపారు. అదేవిధంగా శ్రీ వాసవి మాత ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా పేర్కొన్నారు.

## 'రెవెన్యూ క్లినిక్'కు శ్రీకారం

- ఐదు కౌంటర్లతో క్లినిక్, ప్రజల నుండి అర్జీలు స్వీకరణ
- జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు







ఒంగోలు, మేజర్‌న్యూస్ : రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ కార్యాలయంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ రెవెన్యూ క్లినిక్‌లో ప్రత్యేకంగా ఐదు కౌంటర్లు ఏర్పాటు చేసి అవసరమైన సిబ్బందిని నియమించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'మీకోసం'లో ఎక్కువ ఫిర్యాదులు రెవెన్యూ సమస్యలపై వస్తున్నాయని, అందువల్ల వాటి పరిష్కారానికి ప్రత్యేకంగా ఈ రెవెన్యూ క్లినిక్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇందులో రెవెన్యూ సమస్య మూలం కనుగొనడంతో పాటు దానికి వెంటనే పరిష్కారం చూపుతామన్నారు. ముందుగా జిల్లా స్దాయిలో ఒక నెలరోజులపాటు నిర్వహించిన అనంతరం డివిజన్ స్దాయిలో ఈ క్లినిక్‌లను నిర్వహిస్తామని తెలిపారు. చివరిగా మండల స్దాయిలో నిర్వహిస్తామన్నారు. రెవెన్యూ సంబంధిత సమస్యలను రెవెన్యూ క్లినిక్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ప్రజలకు ఆయన సూచించారు.

### ఇదీ క్రమం...

**రిసెప్షన్ :** ముందుగా అర్జీని స్వీకరించేందుకు ఒక రిసెప్షన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. తహసిల్దార్ స్థాయి అధికారి ఇందులో ఉంటారు. అర్జీని స్వీకరించి సంబంధిత రెవెన్యూ కౌంటర్ వద్దకు అర్జీదారుని పంపిస్తారు.

**కౌంటర్ -1 :** ఆర్.ఓ.ఆర్, పట్టాదారు పాస్ పుస్తకాలు, రిజర్వు ఫారెస్ట్ భూములకు సంబంధించిన సమస్యలను ఈ టేబుల్ వద్దకు తీసుకువెళ్లేలా ఏర్పాట్లు చేశారు.

**కౌంటర్ -2 :** వెబ్ ల్యాండ్ నందు కొత్తగా సర్వేనెంబర్ నమోదు సమస్యలు, భూమి వివరణ మార్పులు, విస్తీర్ణంలో మార్పుల సమస్యలను ఈ టేబుల్ వద్దకు తీసుకువెళ్తారు.

**కౌంటర్ -3 :** చుక్కల భూములు, 22(ఏ)(1) తొలగింపు, ఇంటి నివేశన స్థలములు, అసైన్మెంట్ భూముల సమస్యలను ఈ టేబుల్‌లోని అధికారులు పరిశీలిస్తారు.

**కౌంటర్ - 4 :** రీ సర్వే సమస్యలు, జాయింట్ ఎల్పీఎం, ఇతర సర్వే సంబంధిత సమస్యలను పరిశీలించేలా ఈ టేబుల్ ఏర్పాటు చేశారు.

**కౌంటర్ - 5 :** ఇతర భూ సంబంధిత సమస్యలు ఏమైనా ఉంటే ఈ టేబుల్ వద్దకు తీసుకువెళ్లేలా ఏర్పాట్లు చేశారు. ఆయా సమస్యలను పరిష్కరించేందుకు మూడు రెవెన్యూ డివిజన్ల అధికారులతోనూ తహసిల్దార్లు కూడా ఈ క్లినిక్‌లో అందుబాటులో ఉంటారు. సంబంధిత ఆర్డీవోలు వీటిని పరిశీలిస్తారు.

# తెలుగుదేశంలో కార్యకర్తలే అధినేతలు: గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీలో కారి కార్యకర్తలే అధినేతలని పార్టీకి బలం బలగం కార్యకర్తలని ప్రతి కార్యకర్త సైనికులు వలే పనిచేయాలని, కార్యకర్తల సంక్షేమానికి అభివృద్ధికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ పెద్దపీట వేసి ఎప్పటి కప్పుడు కార్యకర్తల యోగక్షేమాలు తెలుసుకుం టున్నారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. దర్శి నియోజకవర్గంలో ఉత్తమ కార్యకర్తల ప్రశంసా పత్రాలను దర్శి టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ సోమవారం దర్శి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలం, బలగం కార్యకర్తలేనని ప్రతి కార్యకర్త సైనికుని వలె పనిచేసి ప్రజల ఆశయాల కనుగుణంగా ప్రజల లక్ష్యాలకు అనుగుణంగా ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి నడిపించే ఒక మంచి క్రమశిక్షణ గల పార్టీగా మనం రూపుదిద్దుకోగలిగం. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆంధ్ర రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్లేందుకు అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళ వలె చేస్తున్న కృషికి ప్రతి గడపకు అందించే బాధ్యత కార్యకర్తలు తీసుకోవాలని అలా ప్రజల పార్టీగా ప్రజల మంచి కోసం, ప్రజల అభివృద్ధి కోసం, మన ప్రాంతా అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఇదే స్ఫూర్తితో మన నియోజకవర్గంలో 60 మంది కార్యకర్తలను స్ఫూర్తిగా తీసుకొని వచ్చే ఏడాది 300 మంది కార్యకర్తలకు నా చేతులు మీదగా ప్రశంసా పత్రాలు అందించేందుకు ఆ విధమైన కృషి, ఆ విధమైన గుర్తింపు గ్రామ గ్రామాన కార్యకర్తల్లో ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, దొనకొండ, దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు మండల పార్టీ అధ్యక్షులు మోడీ ఆంజనేయులు, మారెళ్ల వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీను, మేడగం వెంకటేశ్వర రెడ్డి,దర్శి టౌన్ టిడిపి అధ్యక్షులు చిన్నా, నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కొత్తవారిని టిడిపిలోకి ఆహ్వానించండి: ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర





పామూరు, మేజర్‌న్యూస్: కొత్తగా తెలుగుదేశం పార్టీలోకి వచ్చే వారిని ఆహ్వానించాలి. టీడీపీ జెండా మోసిన కార్యకర్తలుకు ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా నాకు మెసేజ్ చేయండి సమస్యను బట్టి తక్షణ పరిష్కారం తీసుకుంటాను అని కనిగిరి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని నెల్లూరు రహదారిలో టిడిపి నూతన కార్యాలయం ప్రారంభించారు. కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ నవ్యాంధ్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనకు కన్నతండ్రి లాంటివాడని, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సోదరుడిగా భావించి నియోజకవర్గానికి అధిక నిధులను మంజూరు చేస్తున్నారని తెలిపారు. మరో 10 రోజుల్లో ట్రిబుల్ ఐటీ నిర్మాణం కోసం నిధులు విడుదల అవనున్నాయన్నారు. ఎమ్మెల్యే ఉన్నప్పటికీ టిడిపి జిల్లా అధ్యక్ష బాధ్యతలు కూడా తీసుకోవడం వల్లా జిల్లా మొత్తం పర్యవేక్షిస్తున్నానని అందుబాటులో లేని సమయంలో సమస్యలు ఉంటే తన మొబైల్ నంబర్ కు మెసేజ్ చేయాలన్నారు. సమస్యను బట్టి కార్యకర్తలను పిలిపించుకొని మాట్లాడి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు బొల్లా నరసింహారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు,యారవ శ్రీనివాసులు, పువ్వాడి వెంకటేశ్వర్లు బిల్డర్, పువ్వాడి రామారావు, గుంటుపల్లి శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, బొల్లా మహాలక్ష్మమ్మ, బొల్లా ఝాన్సీ, గుంటుపల్లి దశరథ రాములు,యిర్రి కోటిరెడ్డి, మార్నేని రామకృష్ణ, మోరుబోయిన నరసింహారావు, చుంచు కొండయ్య, ఆకుపాటి వెంకటేష్, పారా వెంకటేశ్వర్లు, బోయిళ్ళ నారాయణరెడ్డి, షేక్. గౌస్ బాషా, నల్లబోతుల వెంకటేశ్వర్లు, దయుండే శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 3301 మొబైల్ ఫోన్ల రికవరీ: ఎస్పీ ఉమామహేశ్వర్

సూర్య ప్రతినిధి బాపట్ల





బాపట్ల జిల్లా ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు మొత్తం రూ. 7,17,80,000/- విలువ కలిగిన 3301 మొబైల్ ఫోన్ లను రికవరీ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పేర్కొన్నారు. ఎవరైనా ఎక్కువ విలువ గల మొబైల్ ఫోన్ లను తక్కువ ధరకు సెకండ్ హ్యాండ్ రూపంలో విక్రయించేందుకు ప్రయత్నిస్తే, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ అటువంటి ఫోన్లను కొనవద్దని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర హెచ్చరించారు. జిల్లా ఎస్పీ బాధ్యతలు చేపట్టిన నప్పటి నుండి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి రికవరీ చేయబడిన సుమారు రూ. 74,60,000/- విలువ గల 373 మొబైల్ ఫోన్ లోను సోమవారం జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమా వేశంలో బాధితులకు జిల్లా ఎస్పీ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ పోతే దానిలో ఉన్న సమాచారం కోల్పోవడం జరుగుతుందన్నారు. మొబైల్ ఫోన్ యొక్క ప్రాధాన్యత దృష్టిలో ఉంచు కొని మిస్సింగ్ మొబైల్ ఫోన్లను ట్రేస్ చేయుటకు జిల్లాలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ మొబైల్ ఫోన్లను మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా గుర్తించి సంబంధిత బాధితులకు అందజేయడం జరిగిందని తెలిపారు. మొబైల్ ఫోన్ లలో వ్యక్తిగత సమాచారం తో పాటు విలువైన డేటా నిల్వ ఉంచుకుంటు న్నారన్నారు. అందువల్ల మొబైల్ ఫోన్ పోతే తిరిగి ఆ డేటాను రికవరీ చేయడం చాలా కష్టతరంగా ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేసేందుకు గత మూడు నెలల కాలంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత 15 రోజు లుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 253 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగిందన్నారు. కేవలం మూడు నెలల కాల వ్యవధిలోనే రూ. 74, 60,000/- విలువ గల 373 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు తమ మొబైల్ ఫోన్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మొబైల్ ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అంది ం టచడంలో విశేషాలు కృషి చేసిన ప్రత్యేక బృం దాన్ని, జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని ఎస్పీ ఉమామహేశ్వర్ అభినందించారు.

# గ్రీవెన్స్‌కు 231 అర్జీలు : కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల



పిజిఆర్ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా నలుమూలల నుంచి బాధితులు కలెక్టరేట్ కు చేరుకుని మా సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రాల ద్వారా కలెక్టర్ కు విన్నవించారు. 231 అర్జీలు నమోదు అయ్యాయి. తన పరిధిలోని వాటికి అక్కడికక్కడే ఆయన పరిష్కార మార్గం చూపారు. తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అర్జీదారులకు హామీ ఇచ్చారు. కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని విచారించించాలని సంబంధిత అధికారులకు పురమాయించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ముందుగా మండల స్థాయిలో తహసిల్దార్ కు అర్జీలు ఇవ్వాలని కలెక్టర్ చెప్పారు. నిర్ణయిత గడువులోగా అక్కడ పరిష్కారం కానిపక్షంలో ఆర్డీవో కార్యాలయంలో తమ విన్నపాలను విన్నవించుకోవచ్చన్నారు. అక్కడ తమకు న్యాయం జరగకపోతే తదుపరి కలెక్టర్ కార్యాలయానికి రావచ్చన్నారు. ఈ క్రమాన్ని ప్రజలకు వివరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను మండల స్థాయిలో అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# బ్లాక్ బెల్ట్, కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్

మార్కాపురం, మేజర్‌న్యూస్: బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ అండ్ కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ఆదివారం రోజు జరిగిన ఎంఎస్ స్పోర్ట్స్ కరాటే స్కూల్ వారి బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్, కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ఉదయం 9 గంటలకు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, బ్లాక్ బెల్ట్ అండ్ కలర్ బెల్ట్ కరాటే పోటీల్ని ప్రారంభించారు, అలాగే ఎస్‌జిఎఫ్ స్కూల్ గేమ్స్ కరాటే నేషనల్‌లో తృతీయ స్థానం సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. 2025 - 2026 నేషనల్ స్కూల్ గేమ్స్ కరాటి పోటీల్లో తృతీయ సానం సాధించిన ఎస్కే. జోయాసిద్దికి మెడల్ వేసి సత్కరించి అభినందించారు. సాయంత్రం అనగా ఆదివారం రోజు సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మార్కాపురం మార్కాపురం సివిల్ జడ్జి జె.కిషోర్ కుమార్, మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, మార్కాపురం సబ్ ఇన్స్పెక్టర్ సైదు బాబు, జడ్పీహెచ్ఎస్ బాలుర హైస్కూల్ హెడ్ మాస్టర్ మునగాల చంద్రశేఖర్ రెడ్డి, మార్కాపురం, డాక్టర్ షేక్ మౌలాలి ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ డాక్టర్ సెల్ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ ఖాసిం, సిపిఐ మార్కాపురం పట్టణ నియోజకవర్గ ఇన్చార్జి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరై బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులని అభినందించి, ఎస్‌జిఎఫ్ఐ స్కూల్ గేమ్ కరాటే జాతీయస్థాయి 2025 -2026 తృతీయ స్థానం సాధించిన విద్యార్థిని ఎస్కే జోయాసిద్దికిని అభినందించారు. మీ బ్లాక్ బెల్ట్, కలర్ బెల్ట్ టెస్ట్ కార్యక్రమాన్ని ఎమ్మెస్ స్పోర్ట్స్ కరాటే స్కూల్ చీఫ్ ఎగ్జా మినర్ మారం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ బెల్ట్ 7వ డాన్, సీనియర్ ఇన్స్పెక్టర్ తోట ప్రసాద్ బ్లాక్ బెల్ట్ సిక్స్త్ డాన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.



# ఎమ్మెల్యే ఆనందబాబుకు కృతజ్ఞతలు తెలిపిన కటకం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: బాపట్ల పార్లమెంట్ కమిటీలో వేమూరు నియోజకవర్గానికి సంబంధించి,మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామానికి చెందిన కటకం కుమారస్వామి బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో కుమారస్వామి నియామకానికి సిఫార్సు చేసిన వేమూరు శాసన సభ్యులు,మాజీ మంత్రి,పార్టీ పోలిట్బ్యూరో సభ్యులు నక్కా ఆనంద బాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు గుంటూరు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆనంద బాబును కలసి పుష్పగుచ్ఛాలనించి శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కుమారస్వామి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రభుత్వ అభివృధి, సంక్షేమ కార్యక్రమాల అమలు గురించి పార్లమెంట్. స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించి పార్టీ పటిష్ఠతకు,కృషి చేస్తానని కటకం తెలిపారు. నియోజకవర్గ స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# సూర్య క్యాలెండర్‌ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ను చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య దినపత్రిక ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకొస్తూ విశ్వసనీయతను సంపాదిం చుకుందని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే వార్తలతో పాటు సమాజ అభివృద్ధికి దోహదపడే సమాచారాన్ని అందిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేటి దినపత్రిక సూర్య బాపట్ల జిల్లా బ్యూరో ఇంచార్జ్ కాటి కమలాకర్ రావు, చీరాల విలేకర్ కాటి సంగీతరావు, వేటపాలెం విలేకర్ తన్నీరు వెంకట శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే కూటమి నాయకులు, కార్యకర్తలు హాజరై క్యాలెండర్ ఆవిష్కరణను విజయవంతం చేశారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## మార్కాపురం జిల్లా లాంఛనమే..!

**మొదటి పేజీ తరువాయి**



పలకల తయారీకి, వ్యాపారానికి ప్రసిద్ధి చెందింది. పైగా అనంతపురం - అమరావతి ఎక్స్ ప్రెస్ వే కూడా మార్కాపురం మీదుగా వెళ్ళడం ఇక్కడి ప్రాధాన్యతగా చెప్పవచ్చు. జిల్లా కేంద్రమైన ఒంగోలుకు 95 కి.మీ దూరంలో, నంద్యాలకు (నల్లమల కొండలకు ఆవలివైపు) 120 కి.మీ దూరంలో ఉంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని మార్కాపురం జిల్లా కావడానికి అర్హతలుగా చెప్పవచ్చు.

**జిల్లా భౌగోళిక స్వరూపం**

జిల్లా భౌగోళిక స్వరూపాన్ని చూస్తే.. మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లాలో కనిగిరి, గిద్దలూరు, యర్రగొండపాలెం, మార్కాపురం నియోజకవర్గాలు భాగం కానున్నాయి. మొత్తం 21 మండలాలు ఉండనున్నాయి. వాటిలో యర్రగొండ పాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు, తర్లుపాడు, మార్కాపురం, పొదిలి, కొనకనమిట్ల, హనుమంతునిపాడు, వెలిగండ్ల, కనిగిరి, పీసీపల్లి, సీఎస్ పురం, పామూరు, గిద్దలూరు, బేస్తవారిపేట, రాచర్ల, కొమరోలు, కంభం, అర్ధవీడు మండలాలు ఉన్నాయి. ఈ జిల్లాలో మొత్తం జనాభా సుమారు 11.42 లక్షలు ఉన్నారు. ఈ ప్రాంతాలు భౌగోళికంగా సమీపంలో ఉండటమే కాకుండా సామాజిక, ఆర్థిక పరంగా కూడా అనుసంధానమై ఉండటంతో, ప్రజలకు పరిపాలనా సౌకర్యాలు మరింత అందుబాటులోకి రావడం ఖాయం. మార్కాపురం జిల్లాగా ఏర్పడితే ప్రజలకు ప్రభుత్వ పథకాలు వేగంగా చేరుతాయి, ప్రజా సేవలు పారదర్శకంగా అమలు కావడానికి వీలు కలుగుతుంది. అంతేకాక, ఈ ప్రాంత అభివృద్ధి గణనీయ స్థాయిలో పెరుగుతుందని స్థానిక నాయకులు విశ్వసిస్తున్నారు.

**ప్రభుత్వ కార్యాలయాల కోసం**

కొత్త జిల్లా పాలన నూతన సంవత్సరం జనవరి 1 నుంచి ప్రారంభం అయ్యే అవకాశాలు మెండుగా కనిపిస్తోంది. ఇప్పటికే అధికారులు ప్రభుత్వ కార్యాలయాల కోసం అన్వేషణ చేపట్టారు. ముఖ్యంగా ప్రభుత్వ శాఖల్లో కీలకమైనవి కలెక్టర్, ఎస్పీ, కార్యాలయాలే. ఇవే అత్యంత కీలకం. మిగిలిన శాఖలకు సంబంధించి డివిజన్ కార్యాలయాలనే జిల్లా కార్యాలయాలుగా వాడుకునే అవకాశం ఉంటుంది. విభాగాలు, ఉద్యోగాలు, సిబ్బంది సంఖ్య దృష్ట్యా ఈ రెండు కార్యాలయాలకు విశాలమైన భవనాల అవసరం ఉంది. కలెక్టర్ కార్యాలయం కోసం అంటేనే సుమారు 10కి పైగా పలు విభాగాలు, పదుల సంఖ్యలో ఉద్యోగులు, సిబ్బంది ఉంటారు. వారికి అవసరమైన గదులు కావాలి. ప్రస్తుతానికి తాత్కాలిక భవనాల కోసం అధికారులు తీవ్రస్థాయిలో కసరత్తు చేస్తున్నారు. కలెక్టర్ కార్యాలయం, పరిపాలన విభాగాల కోసం తర్లుపాడు రోడ్డుకు సమీపంలోని సుంకేసుల కాలనీలో ఇప్పటికే నిర్మితమైన పలు నిర్మాణాలను పరిశీలించారు. అదేవిధంగా స్థానిక డీఎస్పీ కార్యాలయ పరిసరాలను పరిశీలించారు. మరో వైపు స్థానిక ఎస్వీకేపీ కాలేజీని లీజుకు తీసుకుంటే భవనాలతోపాటు విశాలమైన మైదానం అందుబాటులో ఉంటుందని అధికారులు బావిస్తున్నారు. మరో వైపు ఇటీవల జిల్లా రెవెన్యూ అధికారి చిన్నఓబులేశు ఇప్పటికే అన్ని శాఖల అధికారులతో మాట్లాడారు. వారి నుంచి ఆయా శాఖల భవనాలు, వివరాలను సేకరించారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి డీఎస్పీ కార్యాలయం, తర్లుపాడు రోడ్డుకు సమీపంలోని సుంకేసుల నిర్వాసితుల కాలనీలోని భవనాలను పరిశీలించారు.

**మొదటి శుభ వార్త**

మార్కాపురం జిల్లా అవుతున్న తరుణంలో ఇటీవల మొదటి శుభ వార్తను రైల్వే శాఖ ప్రకటించింది. అనంతపురం జిల్లా గుంతకల్లు-మార్కాపురం రోడ్డు మధ్య త్వరలో ప్యాసింజరు రైలు నడిపేందుకు రైల్వే శాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ రైలు ఏర్పాటు ద్వారా ఇక్కడి ప్రజలు తమ రాకపోకలను ఇక సులభతరం చేసుకోవచ్చు. అతి త్వరలోనే ఈ రైలు ప్రారంభం కానుంది. గుంతకల్లు-మార్కాపురం రోడ్డు ప్యాసింజరు రోజూ సాయంత్రం 5.30 గంటలకు గుంతకల్లులో బయలుదేరి రాత్రి 8.30కి నంద్యాల, రాత్రి 11.30కి మార్కాపురం చేరుకుంటుంది.

**ప్రకాశంలోకి అద్దంకి, కందుకూరు**

బాపట్ల, నెల్లూరు జిల్లాలలో కలిపిన అద్దంకి,కందుకూరు నియోజక వర్గాలను తిరిగి ప్రకాశంలో కలపనున్నారు. అద్దంకి ఒంగోలుకు దగ్గరగా ఉంటుంది.. కేవలం 37 కిలోమీటర్ల దూరంలో ఉంది. అలాగే ప్రతి 15 నిమిషాలకు బస్సు ఉండటంతో 45 నిమిషాల్లో చేరుకోవచ్చు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన జిల్లాల పునర్విభజనలో భాగంగా అద్దంకిని బాపట్ల జిల్లాలో కలిపారు. దీంతో అద్దంకి ప్రజలు బాపట్లలో పనులపై వెళ్లాలంటే 90 కిలోమీటర్ల దూరంలో ఉంది. అక్కడికి వెళ్లాలంటే మార్టూరు లేదా ఇంకొల్లు మీదుగా చీరాల వెళ్లి అక్కడి నుంచి బాపట్ల చేరుకోవాలి. ఇది చాలా ఇబ్బందిగా మారింది.. వ్యయప్రయాసలతో కూడిన అంశం. ఇటు కందుకూరు కూడా ఒంగోలుకు దగ్గరే.. 48 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. దీనిని నెల్లూరు జిల్లాలో కలిపారు. కానీ నెల్లూరు 113 కిలోమీటర్ల దూరంలో ఉంది.. రవాణా పరంగా చూస్తే కందుకూరు ఒంగోలుకు దగ్గరగా ఉంటుంది. ఈ నియోజకవర్గాలను తిరిగి ప్రకాశంలో కలిపితే ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందనే డిమాండ్ ఉంది.. ఈమేరకు కూటమి ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేసి, ఉప సంఘం సూచన మేరకు అద్దంకి, కందుకూరులను ప్రకాశం జిల్లాలో కలుపుతూ..క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది.

# అర్హులందరికి బ్యాంకు రుణాలు ఇవ్వాలి: కలెక్టర్




ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రజలకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు బ్యాంకర్లనులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టర్స్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయఅనుబంధ రంగాలలో లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేయాలని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక ఇంటికి ఒక పారిశ్రామిక వేత్తను తయారు చేయని లక్ష్యంగా ప్రభుత్వంపని చేస్తుందనిఆయన చెప్పారు. బ్యాంకర్లు అర్హులైన లబ్ధిదారులందరికీ బ్యాంకు రుణాలు అందజేయాలని ఆయన సూచించారు. జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాలలో 25 వేల 45కోట్ల రూపాయల రుణాలు మంజూరు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 16వేల505 కోట్ల రూపాయల రుణాలను బ్యాంకర్లు మంజూరు చేసారని నూరు శాతం రుణాలు మంజూరు చేసి లక్ష్యాల నుసాధిం చాలని ఆయన బ్యాంకర్లకు చెప్పారు. జిల్లాలో అర్హత గలలబ్ధిదారులకు పాడిగేదెల కొనుగోలు పథకం క్రింద రుణాలు మంజూరు చేయాలని ఆయన బ్యాంకర్లకు చెప్పారు. ప్రకాశం జిల్లాలో ఎక్కువ ప్రాంతం ఫ్లోరైడ్ ప్రభావం ఉందని ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడుతున్నారని సామాజిక బాధ్యతతో బ్యాంకర్లు సహాయ కార్యక్రమాలు చేపట్టా లని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు, పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రమేష్, ఆర్.బి.ఐ ఎ.జీ.ఎం రోహిత్ అగర్వాల్, నాబార్డ్ ఎ.జి.యం రవికుమార్, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సేవలు ప్రజలకు చేరువ కావాలి

**మొదటి పేజీ తరువాయి**

పి.రాజాబాబు మాట్లాడుతూ నేరాల నియంత్రణపై దృష్టి పెట్టడంతో పాటు కేసులను సత్వరం దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. కేసులలో ప్రజలకు సత్వరమే న్యాయం జరిగేలా సంబంధిత చట్టాలు పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా వినియోగించు కోవాలన్నారు. క్షేత్రస్థాయిలో పోలీసులు, రెవెన్యూ అధికారులు సమిష్టిగా పని చేయాలన్నారు. పైకి సివిల్ వివాదాలుగా కనిపిస్తున్నప్పటికీ నేరాలకు ఆస్కారం ఉన్న కేసులపై పోలీసులు, రెవెన్యూ అధికారులు మరింత దృష్టి సారించి, బాధితులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ నేరాల తీరును విశ్లేషించడం ద్వారా నేర నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వాటికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. 2024 సంవత్సరంలోని కేసులు నమోదు 2025తో పోలిస్తే తక్కువ కేసులు నమోదు. శారీరిక నేరాలు, ప్రాపర్టీ నేరాలు, క్రైమ్ ఎగైనెస్ట్ వుమన్, రోడ్ ఆక్సిడెంట్, యుఐ కేసులు 2024తో పోలిస్తే 2025లో తక్కువ కేసులు నమోదు. డయల్ 112 వెంటనే స్పందించటం జరిగింది. జిల్లాలోని పోలీస్ అధికారులకు గౌరవ ఒంగోలు 7వ అదనపు జిల్లా, సెషన్స్ కోర్ట్ జడ్జి టి. రాజా వెంకటాద్రి కొత్త చట్టాలు గురించి, సైబర్ నేరాలు, ప్రాపర్టీ నేరాలలో సాక్షాలను ఏ విధంగా సేకరించటం, రిలేటింగ్ టు ఇన్వెస్టిగేషన్ గురించి, బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరణ గురించి, కేసును ఏవిధంగా నమోదు చేయాలి, నిందితులకు శిక్షలు పడేవిధంగా పలు విషయాలపై అవగాహనా కల్పించి వారికున్న సందేహాలను నివృత్తి చేశారు.

**కేసుల్లో ప్రతిభా పోలీసులకు ప్రశంసా పత్రాలు....**

ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఎల్లప్పుడు గుర్తింపు లభిస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు. కీలక కేసులు త్వరితగతిన ఛేదించడం, ముఖ్యమైన కేసులలో శిక్షలు పడ్డటం, పెండింగులో ఉన్న కేసులను తగ్గించడం, వార్షిక ఫైరింగ్‌లో ప్రతిభ కనపర్చిన, తదితర విధులలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, పిపి,ఏపిపి లను, సిబ్బందిని అభినందించి ప్రశంసా పత్రాలను, రివార్డ్స్ అందజేసిన జిల్లా ఎస్పీ అందచేశారు. ఈ నేర సమీక్ష సమావేశంలో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, మార్కాపురం డిఎస్పీ యు.నాగరాజు, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్,డిటిసి డిఎస్పీ జి.గురునాథబాబు, ఏఆర్ డిఎస్పీకె. శ్రీనివాసరావు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వై. ప్రశాంతి కుమారి, జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ యం.అజయ్ కుమార్, కనిగిరి ఏజేసిఏ కోర్టు, ఏపిపి ఎస్. రఘునాథరావు, ఒంగోలు ఎక్సైజ్ కోర్టు ఏపిపి కె.శ్రావణ్ కుమార్, స్పెషల్ పిపిలు, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, జిల్లాలోని అడిషనల్ పిపిలు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి స్కిల్ కాంపిటీషన్స్‌లో జిల్లా విద్యార్థులు ప్రతిభ

### రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి కైవసం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర స్థాయి స్కిల్ కాంపిటీషన్స్‌లో ప్రకాశం జిల్లా విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. సోమవారం విజయవాడలోని పోరంకి మురళీ రిసార్ట్స్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో మొదటి బహుమతిని కైవసం చేసుకున్నారు. జిల్లాలోని ముండ్లపాడు జెడ్పీహెచ్ఎస్, గిద్దలూరు మండలం విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభకు రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతిని గెలుచుకున్నారు. ఆ విద్యార్థులకు రూ 25,000 నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి జీసిడివో హేమలత పాల్గొన్నారు. రాష్ట్రంలో మొదటి బహుమతి పొందిన విద్యార్థులను, ట్రైనర్ ఉలపు బ్రహ్మయ్యను ఏపిసి దాసరి అనిల్ కుమార్ ప్రశంసించారు.



## చీమకుర్తి పార్సిల్ ఆఫీసులలో ఎక్సైజ్ శాఖ తనిఖీలు



చీమకుర్తి, మేజరన్యూస్: జిల్లా డిస్ట్రిక్ట్ ప్రాహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఆదేశాలు మేరకు గంజాయి, డ్రగ్స్ & ఇతర రాష్ట్రాల సంబంధించి మద్యం సీసాలు గురించి చీమకుర్తి పట్టణం లోని విజయసాయి,వి. ఆర్. ఎల్., ఎస్. డి. ఎల్. ఎస్., ఏ. ఎన్. ఆర్. ఎల్.,పార్సిల్ ఆఫీసులను తనిఖీ చేసి సదరు ఆఫీసుల యందు ఎటువంటి గంజాయి & ఇతర రాష్ట్రాల సంబంధించి మద్యం సీసాలు లేవు అని గుర్తించడమైనది, అదే విధంగా సదరు పార్సిల్ యజమానలకు పండుగల సీజన్ ఉన్నందున అనుమానిత పార్సిల్ ఏమనా ఉన్నయడల తమకు కానీ, తమ కార్యాలయంకు తెలియపర్చమని కోరడమైనది. అదే విధంగా చీమకుర్తి పట్టణంలోని దర్శి పోవు రోడ్డు యందు గంజాయి మరియు ఇతర రాష్ట్రాల మద్యం సీసాలు గురించి రూట్ వాచ్ చేయడమైనది, ఆ సమయంలో ఎటువంటి నేరములు గుర్తించలేదు అని ఎక్సైజ్ సి.ఐ.,ఎం సుకన్య తెలిపారు

## రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం

**మొదటి పేజీ తరువాయి**

అధిక దిగుబడి, లాభాలను పొందవచ్చుని సూచించారు. వెనుకబడిన ఈ ప్రాంత అభివ ృద్ధి కోసం మర్కాపురం జిల్లా సాధన దిశగా జరుగుతున్న కృషిని వివరించారు. రైతుపక్షపాతిగా నిర్ణయాలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపట్ల కృతజ్ఞతగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నాయకులు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోపంచాయతీ రాజ్ డిఈ రవిప్రకాష్, ఏడీ ఏబాలాజీ నాయక్, వ్యవసాయ అధికారి జ్యోత్స్న దేవి, ఉద్యానశాఖ అధికారి రమేష్, ఏఈ మహంకాలయ్య, ఎంపీడీఓ అన్నమ్మ, డిప్యూటీ ఎంపీడీఓ రాఘవ రావు, ఏపీయం రమణి, టీడీపీ మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, మాజీ జడ్పిటీసి రావి బాషాపతి రెడ్డి, కంచర్ల కాశయ్య, మాజీ ఎంపీపీ పులివేముల యేసు దాసు, క్లస్టర్ ఇంచార్జీ పి.గోపినాథ్ చౌదరి, ఈర్ల వెంకటయ్య, నంద్యాల కాశయ్య, గుర్రపుసాల నరసింహా, మేకల అచ్చిరెడ్డి, కూనపులి మహేష్, నంబుల లక్ష్మయ్య, గిడ్డాలు( వెంకటేశ్వర్లు) తంగిరాల అనిల్ తదితర నాయకులతో పాటు పెద్దసంఖ్యలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళమునకు కృషి చేయండి



పర్చూరు, మేజర్‌న్యూస్: సోమవారం స్థానిక శ్రీ అద్దంకి నాంచారమ్మ కళ్యాణ మండపం నందు హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సమ్మేళనానికి ముఖ్య విశిష్ట అతిథిగా విచ్చేసిన శ్రీశ్రీశ్రీ శివ స్వామి మాట్లాడుతూ హిందూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకో వాలని పిలుపునిచ్చారు. భారతదేశానికి ఆత్మ హిందూ ధర్మం హిందూ సంస్కృతి మరియు హిందూ సమాజం కావున హిందూ సమాజాన్ని చైతన్యం చేసి సమైక్యపరిచి మన దేశాన్ని విశ్వ గురువుగా నిర్మాణం చేయాలని లక్ష్యంతో రాష్ట్రీయ స్వయంసేవక సంఘం 1925లో ప్రారంభించడం జరిగిందని అన్నారు. హిందూ సమాజం పట్ల గౌరవం భావం ఏకాత్మతా భావన స్వధర్మం పట్ల అంకితభావం వంటి వాటిని వికసింప చేసేందుకు మీ అందరి భాగస్వామ్యాన్ని కోరుకుంటూ హిందూ సమ్మేళనంను ఏర్పాటు చేయడమైనదని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అయోధ్య రామ మందిర యంత్ర ఉపాసకులు శ్రీ అన్నదానం చిదంబర శాస్త్రి, ముఖ్య వక్త ఆర్ఎస్ఎస్ ప్రాంత సహౌతిక ప్రముఖులు కొత్త రామకృష్ణ , శ్రీరామ్ సుబ్బారావు, రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి సాధినేని యామిని, స్థానిక బిజెపి నాయకులు అడపాలకృష్ణ, హిందూ సమ్మేళ నిర్వహణ సమితి కమిటీ పర్చూరు వారు , శ్రీశ్రీశ్రీ శివస్వామి వారి భక్తులు ,హిందూ సమ్మేళన అభిమానులు, గడకోట రాంబాబు రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

కంభం, మేజర్‌న్యూస్: షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు కాటమాల చెన్నకేశవరావు ఆధ్వర్యంలో 2026 సంవత్సరం డైరీ మరియు క్యాలెండర్ ను సోమవారం విజయవాడలో అంబేద్కర్ స్థాపించిన రిపబ్లిక్ అన్ పార్టీ ఆఫీసులో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ సుబ్బారావు, రిటైర్డ్ మాజీ ఎస్సీ కమిషన్ సెక్రెటరీ, రిపబ్లిక్ ఆన్ పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు దేవి ప్రసాద్, హైకోర్టు అడ్వకేట్స్, కమిటీ మెంబర్స్ కర్రీ రమేష్ బాబు, అల్లూరయ్య, అవిజా సంజీవరావు, కాటమల అజిత్ కుమార్, అడ్వకేట్ కాటమల హవిలా రాణి, లెక్చరర్, మెంబర్స్ పాల్గొన్నారు. ముఖ్య అతిథులుఆర్ సుబ్బారావు, దేవి ప్రసాద్, డాక్టర్ అంబేద్కర్ స్ఫూర్తిని దళితులకు ఈ డైరీ క్యాలెండర్ ద్వారా తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ డైరీలో క్యాలెండర్లో అంబేద్కర్‌కి సంబంధించిన ఎస్సీ, ఎస్టీకి సంబంధించిన సమాచారం ఎంతో ఉందని ఎస్సీ, ఎస్టీలు ఈ డైరీని క్యాలెండర్‌ను చదువుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## గన్ ఫైరింగ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్ఐ కమాలకర్

కురిచేడు, మేజర్‌న్యూస్: గన్ ఫైరింగ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్సై కె.కమలాకర్‌ను జిల్లా ఎస్పి వి.హర్షవర్ధన్ రాజు అభినందించారు. ప్రతి ఏటా పోలీస్ అధికారులకు చీమకుర్తి సమీపంలో గల అడవుల్లో ఫైరింగ్ నిర్వహిస్తూ ఉంటారు. సోమవారం జరిగిన గన్ ఫైరింగ్‌లో ముండ్లమూరు ఎస్ఐ కె. కమలాకర్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. గన్ ఫైరింగ్‌లో 200 పాయింట్ల లకు జిల్లా ఎస్పీ హర్ష వర్ధన్ రాజుకు 188 పాయింట్లు రాగా ముండ్లమూరు ఎస్సై కమలాకర్‌కు 186 దర్శి ఎస్సై మురళీ కు 185 పాయింట్లు వచ్చి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. జిల్లా ఎస్పీ హర్ష హర్షవర్ధన్ రాజు ఎస్సై కమలాకర్‌ని అభినందిస్తూ ప్రశంసా పత్రం తో పాటు ఐదు వేల రూపాయల నగదును ఎస్ఐకి అందజేశారు. ఎస్ఐ కమలాకర్ ఎన్‌సీసీ, ఆర్మీ లోను పని చేసిన కాలంలో గన్ ఫైరింగ్‌లో గోల్డ్ మెడల్ అందుకున్నారు. రఘురామరెడ్డి జిల్లా ఎస్పీగా పని చేసిన సమయంలో ఫైరింగ్ లు ఉత్తమ ప్రతిభ కనబరిచి అవార్డున అందుకున్నారు. ఎస్సైని పోలీస్ అధికారులతో పాటు సిబ్బంది ప్రజలు అభినందనలతో ముంచెత్తారు.

## విద్యాలోకానికి దీపస్తంభం మద్దుల శ్రీనివాసులు



పామూరు, మేజర్‌న్యూస్: విద్యను సేవగా సేవను జీవనతత్వంగా మలుచుకున్న శ్రీ ఆదిత్య, బెల్లంకొండ, వీరిశెట్టి, రత్నం విద్యాసంస్థల అధినేత సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు వారి సతీమణి లక్ష్మీ కుమారి 23వ పెళ్లిరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ ఆదిత్య జూనియర్ కాలేజీ ప్రాంగణంలో కేక్ కట్ చేసి అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులకు తినిపించారు. విద్యాసంస్థలను కేవలం అకాడమిక్ కేంద్రాలుగా కాకుండా కుటుంబ వాతావరణంతో నడిపిస్తున్న నాయకుడిగా మద్దుల శ్రీనివాసులు పాత్ర ప్రశంసనీయమని అధ్యాపకులు పేర్కొన్నారు. విద్యా రంగంలో ఆయన చూపిస్తున్న నిబద్ధత, క్రమశిక్షణ, విలువల పట్ల గౌరవం అనేక తరాల విద్యార్థులకు దిశానిర్దేశకంగా నిలుస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.నాగరాజు, అధ్యాపక బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దుల శ్రీనివాసులు దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



## వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: జాతీయ వినియోగదారుల దినోత్సవం జరిపిన సందగా హైస్కూల్లో విద్యార్థి విద్యార్థులకు వ్యాసరచన పోటీ, డిజిటల్, న్యాయ పాలన ద్వారా సమర్థ సత్వర పరిష్కారం అనే విషయముపై వ్యాసరచన నిర్వహించారు. అందులో మొదటి ద్వితీయ బహుమతులు వచ్చిన వారికి మెమొంటోలు బాలికల ఉన్నత పాఠశాల గిద్దలూరు ప్రథమ బహుమతి – ఎన్ రమ్యశ్రీ –9 క్లాస్, ద్వితీయ బహుమతి – ఎల్ కరిష్మా – 9 క్లాస్, బాయ్స్ ఉన్నత పాఠశాల కె.వెంకట రేవంత్, ఎస్.కె. ఎండీ. ఖుద్దుష్, సూర్య విద్యా నికేతన్ పాఠశాల పి.వి. చైత్ర, కె. హసీఫాలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు వినియోగదారుల సంఘ సభ్యులు అధ్యక్షులు వీరారెడ్డి, సెక్రటరీ వెంకటేశ్వర్లరావు, జాయింట్ సెక్రెటరీ పిడతల రమేష్ రెడ్డి, కొండయ్య, వెంకటేశ్వర్లు. నాయబ్ రసూల్, సూరే శంకర్ రెడ్డి, జి.వి.ఎం.గుప్తా, వీర రాఘవరావు పాల్గొన్నారు.


## జేఈఈ అడ్వాన్స్‌డ్ లక్ష్యంగా ఏఐ శిక్షణ



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి పట్టణంలో కార్పొరేటర్ విద్యా ప్రమాణాలను పాటిస్తూ పనిచేస్తున్న ప్రతిష్టాత్మక బీఆర్ ఆక్స్‌ఫోర్డ్ ఐఐటీ, జేఈఈ, నీట్ అకాడమీ జేఈఈ అడ్వాన్స్‌డ్‌ను లక్ష్యంగా చేసుకుని ఆధునిక ఏఐ (కృత్రిమ మేధ) ఆధారిత శిక్షణ కార్యక్రమం 'ఓ–40 ప్రోగ్రామ్'ను రాబోవు విద్యాసంవత్సరం 2026–27 నుండి ప్రారంభించునున్నట్లు అకాడమీ చైర్మన్ ఉన్నం భాస్కర్ రావు తెలిపారు. ఈ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులకు ఏఐ ఆధారిత పరీక్షలు, స్మార్ట్ స్టడీ మెటీరియల్, 24/7 ప్రాక్టీస్ టెస్టులు అందించడంతో పాటు లైవ్ ఏఐ క్లాసులు నిర్వహించనున్నట్లు చెప్పారు. అనుభవజ్ఞులైన ఐఐటీ ఫ్యాకల్టీ ద్వారా బోధన, విద్యార్థుల సందేహాలకు వెంటనే పరిష్కారం అందించే ప్రత్యేక విధానం ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి పనితీరును విశ్లేషించే వ్యక్తిగత ఏఐ పెర్ఫార్మెన్స్ అనాలిసిస్, వారానికోసారి రిపోర్ట్ కార్డు, వన్–టు–వన్ మెంటార్‌షిప్ ద్వారా విద్యార్థుల ప్రతిభ గుర్తించి మెరుగైన మార్గదర్శకత్వం అందిస్తామని చైర్మన్ ఉన్నం భాస్కర్ రావు తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించేలా ఈ ఏఐ శిక్షణ దోహదపడుతుందని, జేఈఈ అడ్వాన్స్‌డ్‌పై ఆశయాలు ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అభివృద్ధి సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యత: ఎమ్మెల్యే ఏలూరి

మార్టూరు, మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతని ఇస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజా సమస్యల వింటూ తక్షణ పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం నినాదంతో ముందుకు సాగుతుందన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నట్లు వెల్లడించారు. గత ఐదేళ్ల అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అనేక ఏళ్ళు అన్ని రంగాల్లో అస్తవ్యస్తమయాయని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దశలవారీగా ప్రత్యేక ప్రణాళికలతో అభివృద్ధి దిశగా సాగుతున్నట్లు వెల్లడించారు. అన్నదాతల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులకు అవసరమైన సాగునీరు, ఎరువులు సకాలంలో అందిస్తూ... అన్నదాతలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు.



## విద్యార్థుల విజయానికి ఎంపిడివో పర్యవేక్షణ

పీసీపల్లి, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పదవ తరగతి 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను ఎంపీడీవో కృష్ణారావు పీసీపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల పాఠ్యాంశ అవగాహన, సమస్యలు, ఉపాధ్యాయ సూచనలను స్వయంగా పరిశీలించారు.విద్యార్థుల విజయం మా ప్రాంత అభివృద్ధికి ప్రేరణ అని ఆయన తెలిపారు. పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఇష్టపడి చదివి తల్లితండ్రుల ఆశలు నెరవేర్చాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

## అటల్ బిహారీ వాజ్ పేయ్ అటల్‌స్మృతి సమ్మేళనం



కురిచేడు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఆదేశాల మేరకు మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారి వాజ్ పేయ్ అటల్‌స్మృతి సమ్మేళన్ కార్యక్రమంలో భాగంగా దర్శి పట్టణంలోని పొదిలి రోడ్డులో గల ఆర్.ఆర్.ఆర్ ఫంక్షన్ హాల్‌లో బిజెపి సీనియర్ నాయకులు ఏపీ రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ మాదపాకుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు, ఓబిసి జిల్లా అధ్యక్షులు దండు శ్రీనివాసులు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు తీగల సత్యవతి, ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు కూకట్ల నాగేశ్వరరావు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ వాజ్పేయి రాజనీతి ఆయన సుపరిపాలన ఆయన ప్రవేశపెట్టిన పథకాలు కార్గిల్ యుద్ధంలో ఆయన వ్యూహరచన గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉపాధ్యక్షులు తిండి నారాయణరెడ్డి పట్టణ అధ్యక్షులు వల్లభ వరపు అమరేశ్వరరావు, ఉన్నం శ్రీనివాసులు, కనితి నాగభూషణాచారి, శివకోటా చారి, కురంగి నాగేశ్వరరావు, పోతురాజు, వెంకటరామయ్య, బత్తుల శ్రీను, దొడ్డ వెంకటరామయ్య, సురేందర్ రెడ్డి, సుబ్బారెడ్డి, బచ్చు అనిల్, శరత్ కుమార్, వెంకటసుబ్బయ్య, మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు



కర్లపాలెం, మేజర్ న్యూస్: కర్లపాలెం అగ్రహారంలోని శ్రీ బూనీల సమేత శ్రీ జనార్దన స్వామి దేవాల యం లో ధనుర్మాస ఉత్సవాలలో బాగంగా ఆలయ అర్చకస్వామి బృందావనం శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో 14 పాశుర ప్రాధాన్యత ను వివరించారు. ఈ సందర్భంగా జనార్దనస్వామికి పంచామృత స్థాపన,విశేష పూజలు, ఆండాళ్ తయార్ గోష్టి వారిచే శ్రీ కృష్ణ లీలామృతం,భజనలు, రామ రక్ష స్తోత్రం పారాయణం చేశారు.ఈ కార్యక్రమంలో వేదాంతం శ్రీనివాసాచార్యులు, వెంకటరామరాజు తదితర భక్తులు పాల్గొన్నారు

## సొసైటీ సి ఈ ఓ రామచంద్రారెడ్డి మృతి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం చింతాయపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సి ఈ ఓ గాలి రామచంద్రా రెడ్డి (58) గుండెపోటుతో మృతిచెందారు.ఆయన స్వగ్రామం కర్లపాలెం మండలంలోని పాతనందాయపాలెం గ్రామము. రామచంద్రారెడ్డి కి ఇద్దరు కుమారులు విదేశాల్లో ఉద్యోగాల్లో ఉన్నారు.



## పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలి

### ఎమ్మెల్యే దామచర్లను కలిసిన జిల్లా కమిటీలో నియమితులైన నూతన సభ్యులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలని శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ సూచించారు. ఇటీవల జిల్లా కమిటీలో నూతనంగా నియమితులైన సభ్యులు ఒంగోలులో దామచర్ల నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. దామచర్లను కలిసిన వారిలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరావు, ఉపాధ్యక్షులు షేక్ అరిఫా, కార్యనిర్వహన కార్యదర్శిలు గార్లపాటి శ్రీనివాసరావు, కసుకుర్తి అంకరాజు, కార్యదర్శి తంజావూరి శ్రీనివాసమూర్తి, మీడియా కోర్డినేటర్ పాటిబండ్ల రాజశేఖర్, టీడీపీ నాయకులు, తదితరులు ఉన్నారు.

## ప్రజలకు ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు: ఎంపి



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా ప్రజలకు ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలను ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలియజేశారు. ఏడాదిలో వచ్చు 24 ఏకాదశులన్నిటిలో ముక్కోటి ఏకాదశికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. వైకుంట ద్వారాలు తెరుచుకొనే రోజునే అనగా యోగ నిద్ర నుండి లేచిన శ్రీ మహా విష్టువును ముక్కోటి దేవతలు వైకుంట ద్వార దర్శనం చేసుకునే రోజునే ముక్కోటి ఏకాదశిగా లేక తొలి ఏకాదశిగా ప్రజలు పండుగ చేసుకుంటారు. విష్టు భగవానుని పూజించిన వారికి మోక్ష ప్రాప్తి కలుగునని పురాణాలు తెలియజేస్తున్నాయి. జిల్లా ప్రజలు ముక్కోటి ఏకాదశి పర్వదినాన ఉపవాసముండి, విష్టు భగవానుని భక్తిశ్రద్ధలతో పూజించి, సుభ ఫలితాలు పొంది, సుఖ సంతోషాలతో వుండాలని కోరుచూ జిల్లా ప్రజలకు ముక్కోటి ఏకాదశి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



కొండేపి, మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన కొండపి సోమవారం దామచర్ల సత్య యువసేన ఎన్ఆర్‌కె ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రకాశం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొర్రెపాటి రామయ్య చౌదరి, కొండపి మర్రిపూడి మండల పార్టీ అధ్యక్షులు వసంత కుమార్, గోపిరెడ్డి శ్రీనాసులు రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అధికార ప్రతినిధి దాసరి వెంకటేశ్వర్లు, ఒంగోలు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చేరెడ్డి నర్సారెడ్డి, స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుకను అక్రమంగా తరలించే వాహనాలు సీజ్ చేయండి

- ప్రభుత్వ అధికారిక యార్డుల ద్వారా మాత్రమే ఇసుకను కొనుగోలు చేయాలి
- అధికారుల సమీక్షలో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై ఉక్కుపాదం మోపాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలకు వ్యతిరేకంగా ఒక్క ఇసుక రేణువు తరలినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పాలేరు వాగు నుంచి జరుగుమల్లి, పొన్నలూరు మండలాల్లో అక్రమంగా ఇసుకను తవ్వి తరలిస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజుతో కలిసి సంబంధిత అధికారులతో సోమ వారం ప్రకాశం భవనంలో ఆయన సమీక్షించారు. స్థానిక పరిస్థితులపై కలెక్టర్ ఆరా తీశారు. వాగులు, ఇతర వనరుల్లో లభ్యమయ్యే ఇసుకను కేవలం 500 మీటర్ల పరిధిలోని స్థానిక గ్రామస్తులు మాత్రమే వినియోగించుకునేలా ప్రభుత్వం వెసులుబాటు ఇచ్చిందన్నారు. అంతేతప్ప పాలేరులో ఇసుకను తవ్వి ఇతర ప్రాంతాలకు తరలించడానికి అనుమతి లేదన్నారు. ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన యార్డుల నుంచి మాత్రమే వినియోగదారులు ఇసుకను కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు. అక్రమంగా ఇసుకను తరలించే వాహ నాలను సీజ్ చేయాలని చెప్పారు. పాలేరులోని ఇసుకను వాగు ప్రవహిస్తున్న గ్రామాల ప్రజలే వినియోగించుకునేలా ప్రత్యేక ఏర్పాట్లుచేయాలని కలెక్టర్ అన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక కౌంటర్ ఏర్పాటు చేసి, ఇసుక అవసరం ఉన్నట్లుగా పంచాయతీ కార్యదర్శి ద్వారా రసీదు తెచ్చుకున్న వారికే సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. 'ఉచితఇసుక' పేరుతో అక్రమంగా తవ్వినా, రవాణా చేసినా బాధ్యులపై ఉక్కుపాదం మోపాలని పునరుద్ఘాటించారు. ఈ సమా వేశంలో గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, డిటిసి సుశీల, ఒంగోలు డి.ఎస్.పి. ఆర్.శ్రీనివాసరావు, సంబంధిత మండలాల తహసీల్దారులు, పోలీసు ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.


# భైరవకోన ట్రస్టుబోర్డు ప్రమాణస్వీకారం



సిఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోన దేవస్థానం ట్రస్టుబోర్డు ప్రమాణస్వీకారం సోమవారం దేవస్థానం ఆవరణలో దేవాదాయశాఖ అధికారి జి.సత్యనారాయణ, దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. భైరవేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడుగా ముప్పాళ్ల శ్యామ సుందర రాజు, సభ్యులుగా మద్దులూరి శ్రీనివాసరాజు, మద్దులూరి వెంకటరాజు, సారె వెంకటసుబ్బయ్య, గుమ్మోజు ఆదిలక్ష్మమ్మ, జక్కా లక్ష్మీనరసయ్య, పారశివ, జయంపు అంజమ్మ, కోనంగి నాగమ్మ, పంచాంగుల సరళ, దర్శిగుంట్ల ధనమ్మ, మాజీ అఫిషియో సభ్యులుగా అర్చకులు కంబాలదిన్నె వెంకటనరసయ్యలు ప్రమాణస్వీకారం చేశారు. ఈసందర్భంగా ముందుగా శ్రీత్రిముఖ దుర్గభర్గులేశ్వరస్వామి, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వం స్వామిలను ట్రస్టుబోర్డు చైర్మన్, సభ్యులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవాదాయ అధి కారులు ధర్మకర్తలమండలిచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులు అభిమానులు నూతన ట్రస్టుబోర్డును అభినందించి శుభా కాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ అధికారులు సత్యనారాయణ, వంశీ కృష్ణారెడ్డి, ట్రస్టుబోర్డు చైర్మన్ ముప్పాళ్ల శ్యామసుందరరాజు, సభ్యులు, సర్పంచులు ముప్పాళ్ల శ్యామల నారాయణరాజు, కె.కొండయ్య, నాయకులు బొబ్బారి రమేష్, డాక్టర్ బొమ్మన బోయిన వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, యన్.సి. మాలకొండయ్య, తోడేటిపెద అల్లూరయ్య, చెరుకుపల్లె వెంకటరెడ్డి, బోయళ్ల నారాయణరెడ్డి, జి.వెంకటరామరాజు, ఏ.రామకృష్ణంరాజు, ముప్పాళ్ల నరసింహరాజు, దొరతిరపతయ్య, దాసరి మల్లికార్జున, చంద్రశేఖర్, మన్నేపల్లి మహేంద్ర, వి.హనుమంతు, ఆర్.వి.వెంకట కొండయ్య, పి.మాలకొండయ్య, పలువురు నాయకులు, అభిమానులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.



కనిగిరిలో ఒంగోలు టీడీపీ అధ్యక్షులుగా నియమితులైన డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింమారెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపిన ప్రకాశం జిల్లా మార్కెట్‌మార్డ్ ఛైర్మన్లు.



# 'ఫ్యామిలీ మార్ట్'ను ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల





ఒంగోలు, మేజర్‌న్యూస్:

ఒంగోలులోని గద్దలగుంట సమీపంలోని ట్రాఫిక్ పోలీస్ దగ్గరలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఫ్యామిలీ మార్ట్'ను ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌తో పాటు మేయర్ గంగాడ సుజాత, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్‌లు ప్రారంభించారు. ముందుగా అతిథులకు మార్ట్ నిర్వహకులు అరిగ శ్రీనివాసరావు సాదర స్వాగతం పలికారు. అతిథులు మార్ట్‌లో వివిధ విభాగాలను ప్రారంభించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. నగర హోదాకు అనుగుణంగా కార్పొరేట్ స్థాయిలో కొత్త కొత్త వ్యాపార సముదాయాలు ఒంగోలులో నెలకొల్పడం చాలా ఆనందంగా ఉందన్నారు. వ్యాపారం దిన దిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అరిగ శ్రీలక్ష్మీ, కొల్లా మధు, డివిజన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం చేయడం కోసమే ఈ సర్వే

కొల్లూరు, మేజర్‌న్యూస్: భూ యజమానులకు న్యాయం చేయడం కోసమే రీ సర్వే కొనసాగుతుందని మండల రెవెన్యూ అధికారి బి వెంకటేశ్వర్లు అన్నారు.సోమవారం కొల్లూరు పంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామసభలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొల్లూరులో రి సర్వే కార్యక్రమం మొదలవుతుందని ఈ సందరరేగా భూ యజమానులకు సర్వే జరుగు తేది సమయాలను ముందుగానే వ్యక్తిగత నోటీసు ద్వారా నే కాకుండా, ఎస్ఎంఎస్, ఫోన్ కాల్స్ ద్వారా సందేశం అందిస్తామన్నారు. అధికారులు తయారు చేసిన రికార్డుల పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే వేరే గ్రామ సర్వేయర్ ద్వారా విచారించి హద్దులు నిర్ణచయించడం జరుగుతుందన్నారు. ముఖ్య



అతిథిగా పాల్గొన్న మండల టిడిపి అధ్యక్షులు మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ సర్వే వల్ల రైతులకు అనేక ప్రయోజనాలు కలుగుతాయి అన్నారు.ప్రతి రైతు కు ప్రభుత్వ రాజ్యముద్రలతో పట్టాదారు పాస్ పుస్తకం జారీ చేస్తారన్నారు. ఖచ్చితమైన కొలతలు స్పష్టమైన విస్తీర్ణంతో నూతన భూ రికార్డులు తయారవుతాయన్నారు. ఈ సర్వే వల్ల సరిహద్దు వివాదాలు తొలగిపోతాయన్నారు. నూతన రికార్డులతో యజమానులకు బ్యాంకుల నుండి రుణాలు సులభంగా పొందవచ్చు అన్నారు.ఈ సర్వే సమయంలో ఎటువంటి రుసుము లేకుండా సబ్ డివిజన్ చేయబడుతుందన్నారు. రైతుల అవకాశమును ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం ఈ సర్వే కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు గ్రామంలో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసరావు, వీఆర్వోలు వి రామారావు,ఎన్ చిట్టిబాబు,మండల సర్వేయర్ ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులకు,రోగులకు పండ్లు, బ్రెడ్ అందజేత

అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు, మున్సిపల్ కార్మికులకు పండ్లు బ్రెడ్ బిస్కెట్లు పంపిణీ చేశారు. కీర్తిశేషులు కత్తి కొండయ్య జ్ఞాపకార్థం, వారి మనుమలు కత్తి సుబ్బారావు, రాఘవరావు, మోషే సౌజన్యంతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు రోటరీ సెక్రటరీ అలహరి హరిప్రసాద్ తెలిపారు. పూర్వ అధ్యక్షులు వీరయ్య, షేక్ మహమ్మద్ రఫీ, గూడ లక్ష్మీరెడ్డి, అంజాద్ భాష, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధి కార్లు డాక్టర్ జ్యోతి, డాక్టర్ తేజస్వి పాల్గొన్నారు.



## స్వామిత్వ సర్వేపై అవగాహన

బల్లికురవ, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వామిత్వ సర్వే ద్వారా తమకు ఉన్న అన్ని ఆస్తులపై హక్కు సమకూరుతుందని డిప్యూటీ ఎంపీడీవో సుమతి అన్నారు. సోమవారం మండలంలోని వైదన గ్రామంలో జరిగిన స్వామిత్వ సర్వే అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని నివాస స్థలాలను మ్యాపింగ్ చేసి డ్రోన్ టెక్నాలజీ ప్రయోగించి ఆర్థిక పత్రాలు జారీ చేసే ప్రభుత్వ పథకం అన్నారు. ఈ సర్వే ద్వారా యాజమాన్య స్పష్టతను పెంచటం, ఆర్థిక సాధికారత ఆస్తి హక్కు పత్రాలు ఉపయోగించి బ్యాంకు రుణాలు మంజూరు చేయటం, ఇతర ప్రయోజనాలకు వినియోగించుకునేం దుకు స్వామిత్వ సర్వే ద్వారా జారీ చేయబడ్డ పత్రాలు ప్రయోజనం చేకూరుస్తాయన్నారు.సర్వేలో పాల్గొనే సిబ్బంది పారదర్శకతతో జవాబుదారీతనాన్ని ప్రదర్శిస్తూ సర్వేలను కొనసాగించాలన్నారు. ఈ సర్వే పూర్తయితే ఆస్తి సంబంధిత వివాదాలకు పూర్తిస్థాయిలో స్థిరపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చారువాక వేటేశ్వర్లు సంతాప సభ



బాపట్ల, మేజర్ న్యూస్: బాపట్ల శాఖ ఆధ్వర్యంలో టౌన్ హాల్ లో ఆదివారం తోటకూర చార్వాక వెంకటేశ్వర్లు సంతాప సభ జరిగినది. ఈ సభకు ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘ అధ్యక్షులు కరణం రవీంద్ర బాబు అధ్యక్షత వహించారు. పి సీ సాయి బాబు చార్వాక పత్రిక స్థాపించినప్పటినుంచి వెంకటేశ్వర్లు తన సన్నిహిత సంబంధాన్ని వివరించారు.జి వెంకటేశ్వర్లు, ఖాజాఖాన్, అందెల మల్లేశ్వరరావు,ఆదిశేషారెడ్డి, రామమూర్తి,బొలగాని సాంబశివ రావు తమ భావాలను పంచుకున్నారు.

## రైతులంతా భూ రీ సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం అద్దేపల్లి రెవిన్యూ గ్రామం నందు సోమవారం రి-సర్వే పై గ్రామ సభను బట్టిప్రోలు తహసిల్దార్ మేక శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.కార్యక్రమాన్ని ఉద్దేశించి తహసిల్దారు మాట్లాడుతూ రీ..సర్వే నిర్వహణ రైతులకు గొప్ప వరమన్నారు. సుమారు 1923-1924 సంవత్సరంలో బ్రిటిష్ వారు నిర్వహించిన సర్వే ఫీల్డ్ మ్యాపులు ఆధారంగా ప్రస్తుత రెవెన్యూ రికార్డు ఉందని,అయితే ఆరికార్డుల నందు రైతుల యొక్క భూకమతాలు ఒకరి సర్వే నెంబరు మరోకరికి మార్పు కాబడి రైతులు అనేక ఇక్కట్లు పాలు అవుతున్నారన్నారు.కొంతమంది రైతులు యొక్క భూములు పొరపాటుగా 22ఏ లిస్టులో నమోదు కాబడ్డాయని,అవన్నీ ఈ సమగ్ర-రీసర్వేలో ప్రక్షాళన జరుగుతుందని అన్నారు. కార్యక్రమములో రి సర్వే యొక్క విధి విధానా



లను,సమస్యలు వచ్చిన వెనువెంటనే ఆపిల్ చేసుకునే అధికారము రైతుకు కల్పించడం జరిగిందని,అప్పిలేట్ అధికారి నేతృత్వంలో తక్షణమే ఆ గ్రామ పరిధిలోనే సమస్య పరిష్కారం లభిస్తుందని చెప్పారు.అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో భట్టిప్రోలు సర్పంచి ధారా రవికిరణమై,రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయి బాబా, మాచర్ల నాగరాజు,దీపాల శివ శివ ప్రసాదు,వి ఆర్ ఓ ఎన్.లక్ష్మి,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వెలమూరిపాడులో విద్యుత్తు అదాలత్ నిర్వహణ

అద్దంకి, మేజర్‌న్యూస్: వినియోగదారుల సంతృప్తి ధ్యేయంగా ప్రజల చెంత సమస్యలను పరిష్కరించి విద్యుత్ శాఖపై ప్రజల సంతృప్తి స్థాయిని పెంచే విధంగా వినియోగదారుల విద్యుత్ అదాలత్ ను ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ ఈఈ నల్లూరి మస్తాన్రావు తెలిపారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు ఆదేశాల మేరకు వెలమూరిపాడు



గ్రామంలో ప్రత్యేక అదాలత్ నిర్వహించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో భాగంగా నిరంతర 3 ఫేజ్ విద్యుత్ సరఫరా కోసం ఏర్పాటు చేసిన మూడు 100 కే వీ ఏ పరివర్తకాలను కొత్తగా చార్జ్ చేయడం జరిగింది. అనంతరం ఈ ఈ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్క విరిగిన లేదా పాత స్తంభాలను పూర్తిగా మార్చడం జరిగిందని, మొత్తం 68 లక్షల వ్యయంతో 200 కొత్త స్తంభాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అలాగే గ్రామంలోని ఎస్సీ కాలనీలో నెలకు 200 యూనిట్ల కంటే తక్కువ వినియోగం కలిగిన వినియోగదారుల ఇళ్లకు పీఎం సూర్య ఘర్ పథకం క్రింద 2 కే డబ్ల్యు సామర్థ్యం కలిగిన సోలార్ ప్లేట్లు అమర్చడం జరుగుతున్నదని, అనువైన ఇళ్లను గుర్తించి ఆయా వినియోగదారులకు నెలకు 200 రూపాయలు అద్దెగా కట్టడం జరుగుతున్నదని తెలిపారు. తదుపరి విద్యుత్ సిబ్బంది పనితీరు గురించి గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థులందరికీ విద్యుత్ సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటారని, వారితో మాట్లాడుటకు సిబ్బంది అందరి మొబైల్ నంబర్లు పంచాయతీ ఆఫీసులో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఎం. దామోదరం, ఏఈ ఆర్. శివప్రసాద్, జ్యోతి రామారావు, స్థానికులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చేపడుతున్న చర్యలకు ప్రజామోదం లేదు



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపడుతున్న చర్యలకు ప్రజా ఆమోదం లేదని వైఎస్ఆర్సిపి నేత మేరుగ నాగర్జున విమర్శించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై రాష్ట్రంలో ఉద్యమం జరుగిందని, ప్రైవేటీకరణ వలన పేదలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. సోమ వారం తాడేపల్లి వైఎస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూమెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై రాష్ట్రంలో ఉద్యమం జరిగింది. అయినా చంద్రబాబు తన ఆలోచనా విధానాన్ని మార్చుకోలేదు. ప్రైవేటీకరణ వలన పేదలు తీవ్రంగా నష్టపోతారు. మెడికల్ కాలేజీల కోసం ఏ కాంట్రాక్టర్ కూడా రాలేదన్నారు.కాలేజీలను స్వాధీనం చేసుకుంటే ప్రజల ఆగ్రహానికి గురి కాక తప్పదని అర్థం చేసుకున్నారని కానీ ఆదో కాలేజ్ కోసం కిమ్ము ఆసుపత్రికి చెందిన ఒక డాక్టర్ టెండర్ వేశారు. ఒక బక్క టెండర్ పెట్టితే దాన్నే కూడా ఆమోదించడం చూస్తే ప్రభుత్వ ఏటు పోతుంది, ప్రభుత్వ ఆస్తిని ప్రైవేటు వ్యక్తి చేతిలో ఎలా పెడతారని మంత్రి నాగార్జున విమర్శించారు.




## శక్తి యాప్‌పై అవగాహన

చీరాల, మేజర్‌న్యూస్: రాల సబ్ డివిజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గవినివారి పాలెం పంచాయతీ పరిధిలోని ఈగవారి పాలెంలో సోమవారం శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు, బాలికల భద్రతే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గుడ్ టచ్ --బ్యాడ్ టచ్, శక్తి యాప్ వినియోగం, కిడ్నాపింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ద్వారా డయల్ 100 సేవలను వెంటనే వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శక్తి టీం, ఏఎస్సై టి. శివకుమారి,సచివాలయం మహిళా పోలీసు సుధారాణి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అఖండ-2 ఉచిత సినిమా ప్రదర్శన (కాపులకు మాత్రమే)



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు శ్రీపార్వతీ టాకీస్ నందు"అఖండ -2 తాండవం"సినిమా కాపు సంఘం సోదర..సోదరీమణులకు ఉచిత సినిమా ప్రదర్శన,శ్రీ పార్వతి టాకీస్ లో మంగళవారం 30-12-2025 నాలుగు షోలను ఉచితంగా ప్రదర్శింపబడునని కాళంగి వీరవెంకట పాండురంగారావు సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ అవకాశం మంగళవారం ఒక్క రోజు మాత్రమేనని,ఈ ప్రత్యేక ప్రదర్శన కేవలం కాపు సోదరి..సోదరుల కు మాత్రమే ఏర్పాటు చేయబడినదన్నారు.ఈ అవకాశం అందరూ సద్వినియోగం చేసుకోవలసిందిగా మరియు మీ ఇరుగు పొరుగు కాపులకు కూడా తెలియచేసి,అందరూ ఆ సినిమాలోని గొప్పతనాన్ని అర్థం చేసుకోగలరని కోరారు.నాలుగు షోలలో మీకు అవకాశమున్న షో కు రావచ్చునన్నారు. థియేటర్ వద్ద ఎవరిని ఏమి అడగనక్కరలేద ని,డైరెక్ట్ గా లోపలకు వెళ్లి థియేటర్లో కూర్చోవటమేనన్నారు.బాల్కనీ నిండిపోతే,క్రింద కుర్చీలలో,బెంచీలలో కూర్చోవచ్చునని వారు తెలిపారు.సినిమా ప్రదర్శన వేళలు:ఉదయంషో గం 11.30 లకు,మ్యాట్నీ షో గం 2.30లకు,రాత్రి ఫస్ట్ షో గం 6.30 లకు,సెకండ్ షో గం 9.30 లకు ప్రదర్శించబడతాయని వారు పేర్కొన్నారు.



## కమిషనర్‌గా డానియల్ జోసెఫ్ పదవి బాధ్యతలు

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పురపాలక సంఘం కౌన్సిల్ హాలులో సోమవారం జరిగిన సమావేశంలో నూతన కమిషనర్ డానియేల్ జోసెఫ్ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల్లో నిర్లక్ష్యం వహించరాదని, సమీక్ష సమావేశాలకు క్రమం తప్పకుండా హాజరుకావాలని సూచించారు. ఎమ్మెల్యే, చైర్‌పర్సన్ సూచనల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ సమావేశంలో చైర్‌పర్సన్ మించాల సాంబశివరావు, వైస్ చైర్‌పర్సన్ ఉల్లిపాయల సుబ్బయ్య, వార్డు సభ్యులు, కార్యాలయ, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పక్కదారి పడుతున్న డొమెస్టిక్ సిలిండర్లు



కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు గృహ అవసరాల కోసం వినియోగించే డొమెస్టిక్ సిలిండర్లు పక్కదారి పడుతున్నాయని స్థానిక ప్రజలు అంటున్నారు. హెూటల్స్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో టీ షాపులలో నిబంధనలకు విరుద్ధంగా డొమెస్టిక్ సిలిండర్లను వినియోగిస్తున్నారని తద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుందని అంటున్నారు. డొమెస్టిక్ సిలిండర్ తో పోలిస్తే కమర్షియల్ సిలిండర్ ధర ఎక్కువగా ఉండటంతో డొమెస్టిక్ సిలిండర్ లను వ్యాపారులు ఎక్కువగా వినియోగిస్తున్నారు. నిబంధనల ప్రకారం వ్యాపార సంస్థల్లో డొమెస్టిక్ సిలిండర్లను ఉపయోగించరాదని వ్యాపారులు ఇష్టానుసారం యదేచ్ఛగా వాటిని ఉపయోగిస్తున్నారని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# స్మశాన స్థల ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి



వేటపాలెం, మేజర్‌న్యూస్ : వేటపాలెం మండలం అక్కయ్యపాలెం పంచాయతీ పరిధిలోని జంగిలి వెంకట కోటేశ్వరరావు కాలనీ, అబ్దుల్ కలాం కాలనీలకు రెవెన్యూ శాఖ కేటాయించిన స్మశాన స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తిపై తక్షణ చర్యలు తీసుకోవాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ డిమాండ్ చేసింది. డీబీఆర్‌సీ ఏరియా కోఆర్డినేటర్ వి. భగవాన్ దాస్, అక్కయ్యపాలెం మాజీ సర్పంచ్ జంగిలి రామారావు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్డీవో టీ. చంద్రశేఖర్ నాయుడుకు, జేవీకే కాలనీ, అబ్దుల్ కలాం కాలనీ ప్రజలతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాలనీలు ఏర్పడిన నాటి నుంచి స్మశాన స్థలం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్, శాసనసభ్యుల దృష్టికి తీసుకెళ్లడంతో, సంబంధిత కాలనీలకు స్మశాన స్థలం కేటాయించాలని ఆదేశాలు జారీ అయ్యాయని పేర్కొన్నారు. ఈ మేరకు నాటి తహసీల్దార్ ఈ ఏడాది మార్చి నెలలో సర్వే నంబర్ 736లో స్మశాన స్థలాన్ని కేటాయించి, హద్దులు చూపించారని, అప్పటి నుంచి అక్కడే దహన సంస్కారాలు నిర్వహించుకుంటున్నట్లు వివరించారు. అయితే ఆవులు వెంకట్రావు అనే వ్యక్తి ఆ భూమి తనదని చెబుతూ ఐరన్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు సిమెంట్ రాళ్లు సిద్ధం చేసుకొని నిర్మాణ పనులకు ప్రయత్నిస్తున్నాడని, దీనిని అడ్డుకొని స్మశాన స్థలాన్ని రక్షించాలని వినతిపత్రంలో కోరారు. పేదలకు కేటాయించిన స్మశాన స్థలాన్ని ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన బడ్జెట్ వాచ్ జిల్లా చైర్మన్ దేవిద్రాజు, కాలనీ ప్రజలు దాసు, అశోక్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు. నిర్మాణ పనులు నిలిపివేయాలి: ఆర్డీవోసంబంధిత స్థలాన్ని పరిశీలించి అక్కడ జరుగుతున్న నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని, పూర్తి నివేదిక సమర్పించాలని ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు అక్కయ్యపాలెం విఆర్ఓను ఆదేశించారు.



## కొంగలవీడు పంచాయతీలో రోడ్లకు మరమ్మతులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొంగలవీడు పంచాయతీలోని ఆర్ అండ్ బి రోడ్డు గుంతల పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సర్పంచ్ లక్ష్మీప్రసన్న వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి కలెక్టర్ రాజాబాబుకి ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన కలెక్టర్ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సోమవారం సర్పంచ్ భర్త అయినటువంటి భూపాల్ యాదవ్ దగ్గర ఉండి రోడ్లకు మరమ్మతులు చేయించి పనిని పూర్తి చేయించారు. రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టడంపై కలెక్టర్ రాజబాబుకి, డిపిఓఆర్‌కి సంబంధిత అధికారులకు, వాహనదారులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



## 'మన డబ్బులు-మన లెక్కలు' శిక్షణలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం దేశాయిపేటలో ఉన్న చల్ల రామయ్య ధర్మపత్ని కోట సుబ్బమ్మ కళ్యాణ మండపంలో 'మన డబ్బులు-మన లెక్కలు' కార్యక్రమానికి సంబంధించి రెండు రోజుల శిక్షణ కార్యక్రమాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణలు సోమ, మంగళ వారాల్లో కొనసాగనున్నాయి. చీరాల, వేటపాలెం మండలాలకు చెందిన వి.ఓ.ఏలు ఈ శిక్షణలకు హాజరయ్యారు. కార్యక్రమానికి యాంకర్ పర్సన్‌గా కోటేశ్వరరావు వ్యవహరించారు. జిల్లా డీపీఎం ఐబి రవి, చీరాల మండల ఏపీఎం కడెం మధుసూదనరావు, వేటపాలెం మండల ఏపీఎం కాటి అంజిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత, బాధ్యత పెంపొందించడమే 'మన డబ్బులు మన లెక్కలు' కార్యక్రమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సీసీలుగా బుజ్జి, కవిత, శ్రీను, వేణు, అనురాధ, విజయలక్ష్మి, చిన్నయతో పాటు పలువురు వి.ఓ.ఏలు పాల్గొన్నారు.



## చిరస్మరణీయురాలు వెలగపూడి సరస్వతమ్మ

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ప్రాంతంలో స్త్రీ విద్యవ్యాప్తి కి విశేషంగా కృషి చేసిన వారిలో అగ్రగణ్యులు వెలగపూడి సరస్వతమ్మ. 1915లో ఆమె చే ప్రారంభించబడిన యువతి విద్యా నిలయం నేడు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలగ అభివృద్ధి చెందింది. దాని అభివృద్ధికి సరస్వతమ్మ తన జీవిత సర్వస్వాన్ని అర్పించారు. పట్టణం నడిబొడ్డున అర ఎకరం స్థలాన్ని ఆ విద్యా సంస్థకు విరాళంగా ఇచ్చారు .స్త్రీ జనాభివృద్ధికి ఆమె చేసిన కృషి అనన్య సామాన్యమైనది .ఆమె త్యాగనిరతి నిరుపమానమైనది. ఆ విద్యాసంస్థల్లో చదివిన మహిళలు ఆమెను స్ఫూర్తిగా తీసుకొని మహిళాభివృద్ధికై పాటు పడాలి. సరస్వతమ్మ 133వ జయంతి సందర్భంగా సోమవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఎస్ ఎంజి జూనియర్ కళాశాల వద్దనున్న ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమ ంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు , కళాశాల ప్రిన్సిపల్ దుర్గాప్ర సాదరావు, హై స్కూల్ హెచ్ ఎం శివపార్వతి,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎండ్లూరులో రెవెన్యూశాఖ రీ సర్వే



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఏండ్లూరులో సోమవారం రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో రీ సర్వేపై గ్రామ సభ, అవగాహన ర్యాలీని నిర్వహించారు. రైతులు తమకు చెందిన భూములకు సంబంధించి పూర్తి హక్కు పత్రాలతో రీ సర్వే బృందానికి సహకరించాలని డిప్యూటీ తాహసిల్దార్ ఎన్.మాబు సుభాని గ్రామ సభలో కోరారు. జనవరి రెండో తేదీ నుండి ఏండ్లూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాల్లో రీ సర్వే కార్యక్రమం ప్రారంభంగానున్నట్టు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన రీ సర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. తమకు సంబంధించి భూములు సర్వే నెంబర్లు, విస్తీర్ణములు రెవెన్యూ రికార్డుల్లో వీటి ద్వారా పక్కాగా నమోదు కానున్నట్టు ఆయన వెల్లడించారు. రీ సర్వే పై రైతులు, గ్రామస్తులకు మండల సర్వేయర్ యం.రాజేష్ తన ప్రసంగంలో వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కరిచేటి సురేష్, దాసరి వెంకట్రావు, గుర్రం కృష్ణ, నల్లూరి శ్రీనివాసరావు, లు, మండల సర్వేయర్ యం.రాజేష్, వీఆర్వో ఏసీ.ఆది రెడ్డి, గ్రామ సర్వేయర్ సుభాషిణి, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏపీ ఎన్జీ జీవో అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవం





బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఏపీ ఎన్జీ జీవో అసోసియేషన్ యూనిట్ నకు ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా సోమవారం బాపట్ల ఏరియా హాస్పిటల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ ప్రాంగణము నుండి జిల్లాలోని ఏడు తాలూకాల నుండి వచ్చిన 300 మంది ఏపీ ఎన్జీవో సంఘ సభ్యులతో రైల్వే స్టేషన్, డీఎస్పీ కార్యాలయము, పాత బస్టాండు, మున్సిపల్ ఆఫీస్ మీదుగా ఏపీ ఎన్జీవో సంఘ కార్యాలయం వరకు ఊరేగింపు నిర్వహించడం జరిగినది. అనంతరం ఎన్నికల అధికారి అయిన రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ షరీఫ్ నామినేషన్ పత్రాలను సమర్పించడం జరిగినది. జిల్లాలో 17 పదవులు గాను 17 నామినేషన్లు మాత్రమే వచ్చినవి . నామినేషన్ల పరిశీలన అనంతరం 17 నామినేషన్లు సక్రమంగా ఉన్నందున క్రింద తెలిపిన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఈ ఎన్నికలలో అధ్యక్షులు: కామ్రేడ్ పి. నాగేశ్వరరావు ఎం పి హెచ్ ఎస్ పి హెచ్ సి - నరసాయపాలెం. కార్యదర్శి : కామ్రేడ్ బి. ప్రసాదరావు. జూనియర్ అసిస్టెంట్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్, కోశాధికారి కామ్రేడ్ డి. నాగేశ్వరరావు , సి హెచ్ ఓ, డి ఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్ బాపట్ల. సహాధ్యక్షులు కామ్రేడ్ చింత శేషుబాబు ఎంఎ హెచ్ఇఓ, పి హెచ్ సి- వేటపాలెం ప్యానల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా ప్రకటిం చారు. ఈ ఎన్నికలలో పల్నాడు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ రామకృష్ణ గారు సహా ఎన్నికల అధికారిగాను, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కామ్రేడ్ కిలారు జగదీశ్వర్ రావు పరిశీలకులు గాను వ్యవహరించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో గుంటూరు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఘంటసాల శ్రీనివాసరావు, కార్యదర్శి శ్యామ్ సుందర్ శ్రీనివాస్, ప్రకాశం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ కూచిపూడి శరత్ బాబు, కార్యదర్శి కామ్రేడ్ ఆర్. సిహెచ్. కృష్టారెడ్డి కృష్ణ,ఎన్టీఆర్ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు సందేశాలు ఇచ్చారు.



## విద్యాశక్తి అమలుచేయాలి: ఎంఇఓ

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం అమలుచేస్తున్న విద్యాశక్తి కార్యక్రమాన్ని తప్పనిసరిగా పాఠశాలల్లో అమలుచేయాలని ఎంఇఓ ఆర్.కొండారెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం మండలంలోని శీలంవారిపల్లె కదిరివెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ప్లస్ కళాశాల,సిఎస్ పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను ఎంఇఓ సందర్శించి విద్యాశక్తి అమలును పరిశీలించారు. ఈసందర్భంగా గణితం, సైన్సు, ఆంగ్లం సబ్జెక్టుల విషయంలో ఐఐటి చెన్నై వారు రూపొందించిన మేరకు భోదనాభ్యాసం చేయాలని అదేవిధంగా విద్యాశక్తి అమలులో మండలంలో ఉన్నత పాఠశాలలు వెనుకంజలో ఉన్నట్లు పురోగతి సాధించాలని అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులకు వందరోజుల ప్రణాళిక విద్యను అమలు చేయాలని ఎఫ్ఎల్ఎన్ అమలులో మంచిఫలితాలు కనబరచిన ఉపాధ్యాయులకు అవార్డులు ఇవ్వడం జరుగుతుందని ఉపాధ్యాయుల సమాచార పద్ధతిని పరిశీలించుకుని నమోదు చేసుకోవాలని ఉపాధ్యాయులకు ఎంఇఓ సూచిం చారు. ఎంఇఓ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.



## క్రమశిక్షణతో చదివితేనే మెరుగైన ఫలితాలు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వన్ ఆఫీసర్ వన్ ఇన్స్టిట్యూషన్ కార్యక్రమం భాగంగా పుల్లలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వందరోజుల చదువు ప్రణాళికపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మరియదాసు మాట్లాడుతూ, విద్యార్థులు 100 డేస్ షెడ్యూల్‌ను క్రమశిక్షణతో పాటిస్తే మెరుగైన ఫలితాలు సాధించగలరని సూచించారు. ప్రతి రోజు లక్ష్యంతో చదువు కొనసాగించాలన్నారు. తదుపరి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం అమలు స్థితిని స్వయంగా పరిశీలించిన ఎంపీడీవో భోజనశాల, వంటశాల, ఆహార పదార్థాల నాణ్యతపై విచారణ చేశారు. అక్కడ కుక్ ఏజెన్సీలు, ప్రధాన ఉపాధ్యాయులతో మాట్లాడి పథకం అమలుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల మధ్య కూర్చుని భోజనం చేసిన ఆయన, విద్యార్థుల అభిప్రాయాలను కూడా సేకరించారు.

## ఎల్ఐసి ఉద్యోగి భూపతి తల్లి వెంకాయమ్మ మృతి



వేటపాలెం మేజర్‌న్యూస్: ఎల్ఐసి ఉద్యోగి భూపతి నాగేశ్వరరావు తల్లి భూపతి వెంకాయమ్మ (వయసు 75) అనారోగ్యంతో సోమవారం కన్నుమూశారు. ఈ విషాదం తెలిసిన వెంటనే చీరాల బ్రాంచ్ మేనేజర్ రమేష్ బాబు, యూనియన్ నాయకులు టి. విజయ్ కుమార్, కార్యాలయ సిబ్బంది భూపతిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దివ్యాంగ ఉద్యోగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సేవలందుతున్న భూపతి నాగేశ్వరరావుకు ఎల్ఐసి యాజమాన్యం, యూనియన్ అండగా నిలవడం మానవీయ విలువలకు నిదర్శనం అని బ్రాంచ్ మేనేజర్ రమేష్ బాబు పేర్కొన్నారు. "ఈ కష్ట సమయంలో ఎల్ఐసి కుటుంబం ఆయనకు అండగా ఉంది" అని ప్రత్యేకంగా చెప్పారు. భూపతి వెంకాయమ్మ మృతదేహాన్ని చూడటానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అలాగే వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# చీరాల 2 టౌన్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

**సూర్య ప్రతినిధి బాపట్ల**

వార్షిక తనిఖీల్లో భాగంగా చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ తనిఖీ చేశారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, చెడునడత కలిగిన వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచుతున్నామని తెలిపారు. చీరాల పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఇతరులకు ఇబ్బందులు కలగకుండా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు. సోమవారం వార్షిక తనిఖీల్లో భాగంగా చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ముందుగా సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్‌లో నిర్వహిస్తున్న క్రైమ్ రికార్డులు, విచారణ దశలో ఉన్న కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ పరిధిలో ఎక్కువగా జరుగుతున్న నేరాలు, రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలు, అత్యవసర నంబర్ల నుంచి వచ్చిన కాల్స్‌కు పోలీసులు స్పందిస్తున్న తీరు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, నమోదు



కాబడిన కేసుల దర్యాప్తు విధానాన్ని సమీక్షించినట్లు తెలిపారు. మహిళల భద్రత, గంజాయి నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, గతంలో నేరాలు చేసి ప్రవర్తన మార్చుకోకుండా తరచూ నేరాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి పీడీ చట్టం అమలు చేసి జిల్లా బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. రౌడీ షీటర్ల జీవన విధానంలో మార్పు తీసుకురావడానికి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని, చీరాల పట్టణంలో శాంతి భద్రతలు కాపాడటంలో కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పనితీరును కూడా పరిశీలించినట్లు వెల్లడించారు. ప్రజలు సమస్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావచ్చని, 24/7 అందుబాటులో ఉంటామని చెప్పారు. రానున్న నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఇంటివద్దనే సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో ఇతరులకు ఇబ్బంది కలిగించే కార్యక్రమాలు నిర్వహించ కూడదన్నారు. ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, 31వ తేదీ సాయంత్రం నుంచి నాకాబందీ, పెట్రోలింగ్, లాడ్జీలు, బస్టాండ్, రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపడతామని తెలిపారు. చీరాల, బాపట్ల పరిధిలోని సముద్రతీర ప్రాంతాల్లో ఉన్న రిసార్ట్స్ నిర్వాహకులకు ఇప్పటికే సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, జిల్లాకు చెడ్డ పేరు రాకుండా ఉండేందుకు పాటించాల్సిన నిబంధనలపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించి ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చీరాల సబ్ డివిజన్ డీఎస్పీ ఎండి. మోయిన్, చీరాల రెండవ పట్టణ ఇన్స్పెక్టర్ నాగభూషణం, ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




## స్వయం ఉపాధి యూనిట్ల పంపిణీ

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం మండలం వెలుగు–డీఆర్‌డీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద మోటుపల్లి పంచాయతీ పరిధిలో రెండు స్వయం ఉపాధి యూనిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పొద వీరయ్య హాజరయ్యారు. మండల అభివృద్ధి అధికారి ధనలక్ష్మి, ప్రాంత సమన్వయకర్త ఆచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పథకం కింద కే. దుర్గా భవానీకి టెంట్ హౌస్ ఏర్పాటు కోసం ఐదు లక్షల రూపాయల రుణం మంజూరు చేయగా, ప్రతి లక్షకు ముప్పై ఐదు వేల రూపాయల చొప్పున సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. మిగిలిన మొత్తాన్ని లబ్ధిదారు చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. ఇప్పటివరకు గ్రామానికి ఐదు నుంచి ఆరు కిలోమీటర్ల దూరంలో మాత్రమే టెంట్ హౌస్ ఉండేదని, గతంలో దుర్గా భవానీ భర్త కూలీగా పనిచేశారని, ఇప్పుడు అదే టెంట్ హౌస్‌కు యజమానిగా మార డం అభినందనీయమని పేర్కొన్నారు. అదేవిధంగా డి. కవితకు పేపర్ ప్లేట్లు తయారు చేసే యంత్రం కోసం మూడు లక్షల యాభై వేల రూపాయల రుణం మంజూరు చేయగా, దీనికీ ప్రతి లక్షకు ముప్పై ఐదు వేల రూపాయల చొప్పున సబ్సిడీ అందుతుందని వివరించారు. ఈ అవకాశాలను గ్రామంలోని యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ గ్రామంలోని చిన్న సన్నకారు రైతులు, చిరు వ్యాపారులు, స్వయం ఉపాధి ప్రారంభించదలచిన వారికి రుణాలు అందించేందుకు బ్యాంకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాంబయ్య, రామాంజనేయులు, సత్యం, వ్యవసాయ ప్రోత్సాహక అధికారి సుబ్బారావు, సమాఖ్య సమన్వయకర్త మాధవి, గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మన డబ్బులు మన యాప్‌పై రెండు రోజుల పాటు శిక్షణ



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు వెలుగు కార్యాలయంలో పర్చూరు మరియు కారంచేడు మండల గ్రామ సంఘ సహాయకులకు మన డబ్బులు మన లెక్కల కు సంబంధించి శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. మన డబ్బులు మన లెక్కలు యాప్ ద్వారా సంఘాల సభ్యులకు ప్రతి సభ్యురాలు తన యొక్క పొదుపు మరియు అప్పు వివరాలను ఎప్పటికప్పుడు తమ మొబైల్ ద్వారా చూసుకునే సౌకర్యం ఏర్పడుతుందని బాపట్ల జిల్లా సంస్థ గత నిర్మాణం డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ కాకి రవికుమార్ వివరించారు. తద్వారా సంఘాల్లో జరిగే టువంటి చిన్న చిన్న తప్పిదాలు అరికట్టవచ్చన్నారు. సంఘం మరియు సభ్యుల యొక్క లెక్కలు పారదర్శకంగా ఉంటాయి. సంఘం సభ్యులు ప్రతినెల నిర్ణీత తేదీ ప్రకారం సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం, సమావేశాలకు గ్రామ సంఘ సహాయకులు మొబైల్ ద్వారా హాజరై ఆ సమావేశంలో వారి యొక్క లెక్కలన్నింటినీ కూడా మొబైల్ ద్వారా ఆన్లైన్ చేయడం జరుగుతుందన్నారు. మన డబ్బులు మన లెక్కలు యాప్ లో సంఘ సభ్యులు లెక్కలతో పాటు వారు ఏమైనా ఉత్పత్తులను గనుక తయారు చేసినట్లయితే ఆ ఉత్పత్తుల కు సంబంధించిన వివరాలను కూడా నమోదు చేయవచ్చన్నారు. ఈ యాప్ గురించి అన్ని గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి అందరికీ తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ కే. విజయభాస్కర్, ఓ. శ్రీనివాసరావు లతో పాటుగా పర్చూరు, కారంచేడు ఏపీఎంస్ టీ మోహన్ రావు, కె .రామకృష్ణ , సీసీలు రెండు మండలాల వివోఏలు పాల్గొన్నారు.

## సతుకుపాడులో స్వామి మిత్రపై గ్రామసభ




జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సత్తుకుపాడు గ్రామంలో సచివాలయంలో స్వామి మిత్రపై గ్రామసభ పంచాయతీ కార్యదర్శి అనూష ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన గ్రామసభలో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తమ ఇళ్లలో గృహాలు ఖాళీ స్థలాలు కొలతలు వేసి దానికి సంబంధిం చిన అన్ని రకాల కాగితాలను పరిశీలించి వీటిని స్వామి మిత్ర గుర్తించడం జరుగుతుందన్నారు. దీనివల్ల భవిష్యత్తులో రిజిస్ట్రేషన్ ద్వారా బ్యాంకుల నుంచి రుణాలు పొందవచ్చని ప్రభుత్వం నుంచి ఐడెంటి కార్డులు కూడా మీకు అందిస్తారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. మీ గృహాలకు ఇంటి యజమానులేని సమక్షంలో సర్వేకి ఎవరు వెళ్ళరాదని యజమాని ఉంటేనే సర్వే చేయాలని గ్రామాల్లో తగాదాలు రాకుండా గ్రామాల సర్పంచులు టిడిపి నాయకులు సమక్షంలో మీ సర్వే చేస్తే ఎటువంటి విభేదాలు గొడవలు రావని కావున ప్రజలు సహకరించాలని మరోసారి డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వరరావు సూచించారు. మండల టిడిపి కన్వీ నర్ పోకూరి రవీంద్రబాబు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధులకు రగ్గులు పంపిణీ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ బాపట్ల ఆధ్వర్యంలో సోమవారంలో భాగంగా కర్లపాలెం మండలం దాసు నగర్ కు చెందిన వృద్ధులైన ఎనిమిది కుటుంబాలకు రగ్గులను ఫౌండేషన్ అధ్యక్షులు పెనుమెత్స శివాజీ రాజు అందజేశారు. ఈ సందర్భంగా శివాజీ



రాజు మాట్లాడుతూ మా వంతు సహాయంగా బియ్యము, దుప్పట్లు, రగ్గులు , నిత్యవసర సరుకులు అనారోగ్యంగా ఉన్నవారికి ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో పెనుమెత్స నరసింహమూర్తి రాజు తడ,నక్క రమేష్, వేగిరాజు శ్రీనివాసరాజు, మేకల రవికుమార్, మేకల ఎల్లయ్య పాల్గొన్నారు.

## ఎపిటీఎఫ్ అధ్యక్షుడుకు అభినందనలు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్(ఎపిటీఎఫ్)జిల్లాఅధ్యక్షుడుగా ఎన్నికైన షేక్ నాయబ్ రసూల్ కు మండలంలోని కోవిలంపాడు పంచాయతీ ప్రముఖులు,మండల టిడిపి సీనియర్ నేత షేక్ బడేనాయబ్ రసూల్(చంద్రపూర్, మహారాష్ట్ర) అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బడేనాయబ్ రసూల్ మాట్లాడుతూ ఉపాధ్యాయవృత్తిలో ఆదర్శంగా నిలిచి ఎపిటీఎఫ్ అభివృద్ధికి విశేషంగా క ృషిచేసిన నాయబ్ రసూల్ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్(ఎపిటీఎఫ్) జిల్లాఅధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికవడం గర్వకారణమని నాయబ్ రసూల్ రానున్న రోజుల్లో మరింత ఉన్నత పదవులు పొందాలని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి విశేష కృషిచేసి ఉపాధ్యాయ వర్గాల అభిమానాన్ని పొందాలని కోరుకుంటూ ఎపిటీఎఫ్ జిల్లా అధ్యక్షుడుకు ప్రత్యేక అభినందన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు టిడిపినేత షేక్ బడేనాయబ్ రసూల్ అన్నారు.



## ప్రకృతి సాగు ఉత్పత్తులను విరివిగా వాడాలి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: ఆరోగ్యం కోసం ఆస్పత్రులకు వెళ్ళకుండా, మంచి ఆహారం ఉత్పత్తులను వినియోగించుకొని, ఖర్చును తగ్గించుకోవడమే గాకుండా, ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకో వచ్చని మండల వ్యవసాయ అధికారి బి.ప్రసాదరావు తెలిపారు. సోమవారం స్థానిక మండల కాంప్లెక్స్ నందు ఏర్పాటు చేసిన ప్రక ృతి సాగు కూరగాయలు, పండ్ల స్టాల్‌ను ప్రతి సోమవారం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతీ ఉద్యోగి, కార్యాలయ పనుల నిమిత్తం వచ్చు వారందరు, వాటిని కొనుగోలు చేయాలని అని చెప్పారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, అనంత లక్ష్మి, వాణి. కోటి రత్నం, శివ పార్వతి, నాగ సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్న ఎస్ఐ




సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు చేతులమీదుగా స్థానిక యస్ఐ యం.వెంకటేశ్వరనాయక్ ప్రశంసాపత్రం అందుకున్నారు. ఎస్ఐ స్థానిక పోలీసుస్టేషనులో భాద్యతలు చేపట్టిన నుండి విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ కేసులు పెండింగులో లేకుండా త్వరితగతిన పరిష్కరించడం మండల ప్రజల అభిమానాన్ని పొందుతూ వీలున్నంత మేరకు కౌన్సెలింగ్ ఇచ్చి ఇరువర్గాలకు సూచనలు చేసిలోక్ అదాలత్ ద్వారా రాజీచేసినందుకు గుర్తించి ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. సోమవారం ఒంగోలులో జరిగిన కార్యక్ర మంలో ఎస్పీ హర్షవర్ధన్ రాజు నుండి యస్ఐ వెంకటేశ్వరనాయక్ ప్రశంసా పత్రం అందు కున్నారు. విధుల్లో చేరిన అనతికాలంలోనే మండలంలోని అన్నివర్గాల ప్రజల అభిమానాన్ని పొంది జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్న ఎస్ఐకు మండలానికి చెందిన పలువురు అభినందనలు తెలిపారు.



## మామిడి తోటలను పరిశీలించిన ఉద్యాన శాఖ అధికారులు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పాలేటి పాడు గ్రామంలో మామిడి రైతులకు ఉద్యాన శాఖ అధికారి ప్రస్తుత పరిస్థితులలో మామిడి తోటలలో పూత నుండి కోత వరకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించినట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి కామేశ్వరరావు పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితులలో మామిడి తోటలో తేనె మంచి పురుగు నివారణకు పూత మొదలయ్యే సమయంలో పెందులు తయారయ్యే సమయంలో కూడా పూత ఆకులపైనే కాకుండా మొదలైన కొమ్మల పైన కూడా పూలు విచ్చుకో కముందు ఈ క్రింది మందులను స్ప్రే చేసి పిచికాయ్ చేయాలని సూచిం చారు. పురుగుమందులు సమద్వంతంగా నివారించవచ్చని వీలైనంతవరకు పురుగు మందులు పూత ఎక్కువగా ఉన్నప్పుడు పిచికారి చేయాలన్నారు. మామిడికాయలు 80 నుంచి 100 గ్రాములు ఉన్నప్పుడే కోర్ట్ గవర్డం వలన దాని నుండి కాయలను రక్షించుకోవచ్చు అన్నారు. ఎర్ర పుట్టలలో పండుగ విద్యుత్తి ఐదు కన్నా ఎక్కువగా ఉండటం వల్ల గురించి చర్చించడం జరిగినట్టు తెలిపారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి : ఎస్పీ

**సూర్యప్రతినిధి, బాపట్ల**

మహిళల భద్రత, రోడ్డు ప్రమాదాల నియంత్రణపై బాపట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం మరింత దృష్టి సారించిందని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. సోమవారం, బాపట్ల జిల్లా వార్షిక నేర నివేదిక పై జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ గారు విలేకరుల సమావేశం నిర్వహించారు. 2025 సంవత్సరానికి సంబంధించిన నేరాలు, వాటి పురోగతిని మీడియా ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 2025 సంవత్సరంలో బాపట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజలకు రక్షణ కల్పించడం, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు, మహిళల రక్షణలో ముఖ్యమైన పాత్ర పోషించిందన్నారు. దీనికి ప్రధాన కారణం ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడమేనని తెలిపారు. వ్యవస్థను బలోపేతం చేయడం, రౌడీలకు కౌన్సిలింగ్ నిర్వహించడం, గ్రామస్థాయి నుంచి విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టడం, మండలస్థాయి అధికారులతో పల్లె నిద్ర కార్యక్రమాలు నిర్వహించడం, నేరాలు నమోదు అయిన వెంటనే వేగవంతమైన దర్యాప్తు చేసి చార్జ్‌షీట్లు దాఖలు చేయడం, రౌడీల కదలికలపై సమీక్షలు నిర్వహించడం వంటివి చేపట్టామన్నారు. ప్రభుత్వ ప్రాధాన్య అంశాలైన మహిళల భద్రత, రోడ్డు భద్రత, గంజాయి నిర్మూలన, సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సీసీ కెమెరాల వినియోగం, బైండోవర్ కేసులు, కౌన్సిలింగ్, చెడు నడత కలిగిన వారిపై నిఘా కారణంగా నేరాల తీవ్రత తగ్గిందన్నారు. 2025 సంవత్సరంలో మహిళలపై జరిగే నేరాలు గతేడాదితో పోలిస్తే గణనీయంగా తగ్గాయని,



మహిళల భద్రత కోసం 5 ప్రత్యేక శక్తి బృందాలను ఏర్పాటు చేసి 2611 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు 66,000 పైగా శక్తి యాప్ డౌన్‌లోడ్లు జరిగాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం 9 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, వారికి శిక్షణ అందించామని, ఈ బృందాల్లో హైవే పోలీసులు, రవాణా శాఖ అధికారులు, టోల్ ప్లాజా సిబ్బంది సంయుక్తంగా పనిచేస్తూ అవగాహన, ఎన్ఫోర్స్‌మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ప్రతి శనివారం "నో యాక్సిడెంట్ డే"గా 19 పోలీస్ స్టేషన్‌ల పరిధిలో నిర్వహిస్తున్నామని తెలిపారు. హెల్మెట్ అవసరంపై 640 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, కర్నూలు బస్సు ప్రమాదం తర్వాత ట్రావెల్స్ బస్సులు, భారీ వాహనాలపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు. అవసరమైతే డ్రైవర్లతో పాటు యాజమాన్యాలపై కూడా కేసులు నమోదు చేస్తున్నామని చెప్పారు. సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక బృందాలతో పనిచేస్తూ, డిజిటల్ అరెస్ట్, ఫేక్ వెబ్‌సైట్ల ద్వారా మోసాలకు పాల్పడిన ముద్దాయిలను ఇతర రాష్ట్రాల్లో అరెస్టు చేశామని తెలిపారు. 13 కేసుల్లో కఠిన శిక్షలు విధించగా, 7 కేసుల్లో జీవిత ఖైదు, 2 కేసుల్లో 20 సంవత్సరాల జైలు శిక్షలు విధించారని చెప్పారు. గంజాయి వినియోగం, రవాణా నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టామని, 228 మంది వినియోగదారులపై కేసులు నమోదు చేశామని వివరించారు. 2025లో 5285 కేసులు నమోదు కాగా, ఇది గతేడాదితో పోలిస్తే 15% తగ్గుదల, తీవ్ర నేరాలు 19%, దొంగతనాలు 7% తగ్గాయి. దొంగిలించబడిన ప్రాపర్టీలో 68% రికవరీ సాధించామని తెలిపారు. పోక్సో కేసులు 30% తగ్గాయి. సైబర్ నేరాలు 37% తగ్గాయి. కోర్టు పరిష్కారాల్లో 199% పురోగతి సాధించామని 1319 మందికి జైలు శిక్ష విచ్చే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

ప్రాపర్టీ కేసుల్లో రూ.3.62 కోట్ల రికవరీ చేయడంతో పాటు, ద్విచక్ర వాహనాల చోరీ కేసుల్లో రూ.40 లక్షల విలువైన 60 బైకులను రికవరీ చేసి ముద్దాయిలను జైలుకు పంపినట్లు తెలిపారు. మీడియా పాత్రను ప్రశంసిస్తూ, పోలీస్ శాఖ కార్యకలాపాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పాత్రికేయ మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ జి. రామాంజనేయులు, రేపల్లె డీఎస్పీ ఎ.శ్రీనివాసరావు, చీరాల డీఎస్పీ ఎండి.మోయిన్, జిల్లాలోని పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

# సౌరవిద్యుత్తు ఉత్పత్తి కేంద్రానికి భూ కేటాయింపులు: కలెక్టర్




**సూర్యప్రతినిధి, బాపట్ల**

జిల్లాలో భారీ పరిశ్రమగా సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నిర్మిస్తున్నందున భూమి త్వరగా కేటాయించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి తెలిపారు. వివిధ ప్రాజెక్టుల మంజూరు, నిర్మాణాలకు అవసరమైన భూ సేకరణ, భూమి కేటాయింపులపై రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో హైబ్రిడ్ విధానంలో సమావేశం నిర్వహించారు. సౌర విద్యుత్ ఉత్పత్తి పరిశ్రమకు నిధులు సిద్ధంగా ఉన్నందున వేగంగా భూమి కేటాయించాలని కలెక్టర్ చెప్పారు. అద్దంకి నియోజకవర్గం కింద బల్లికురవ మండలంలో 768 ఎకరాలు, మిగిలినవి సంతమాగులూరు మండలంలో భూమి గుర్తించాలన్నారు. 400 మంది రైతుల నుంచి భూసేకరణ జరగాల్సి ఉండగా ప్రక్రియ వేగంగా చేపట్టాలన్నారు. భూసేకరణ కొరకు రూ.120 కోట్ల నిధులు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. భూమి కేటాయిస్తే పనులు వేగంగా జరిగే అవకాశం ఉందన్నారు. ఉత్పత్తి రంగాలతోనే అభివృద్ధి వేగంగా సాగుతుందన్నారు. రైతులకు నగదు చెల్లింపులు జరిగేలా దస్త్రాలను సిద్ధం చేయాలన్నారు. రైతులకు నష్టం లేకుండా చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. జాతీయ రహదారులు వేగంగా పూర్తయితే రవాణా రంగం మరింత మెరుగుపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఎన్ హెచ్ ఏ-167 ఏ, ఎన్ హెచ్ ఏ-544జి, ఎన్ హెచ్ ఏ-16, ఎన్ హెచ్ ఏ-216 రహదారులకు భూమి త్వరగా కేటాయించాలన్నారు. అలాగే భూములు ఇచ్చిన రైతులకు నష్టపరిహారం వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి భూమి సేకరణ చేయాలన్నారు. నల్లమడ కాల్వ ఆధునికీకరణకు భూమి త్వరగా సేకరించాలన్నారు. భారత తీర ప్రాంత భద్రత కేంద్రానికి భూమి కేటాయింపులు వేగంగా పూర్తి చేయాలన్నారు. 46 హెల్త్ క్లినిక్ లకు అవసరమైన భూమి గుర్తించి సేకరించాలన్నారు. తద్వారా వేగంగా ఆరోగ్య కేంద్రాలు వేగంగా నిర్మించాలని అధికారులకు సూచించారు. సేకరణలో జాప్యం ఉండరాదని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# అటల్ బిహారీ వాజ్ పేయ్ అటల్‌స్మృతి సమ్మేళనం



కురిచేడు, మేజర్‌న్యూస్: భారతీ య జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఆదేశాల మేరకు మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయ్ అటల్‌స్మృతి సమ్మే ళన్ కార్యక్రమంలో భాగంగా దర్శి పట్టణంలోని పొదిలి రోడ్డులో గల ఆర్.ఆర్.ఆర్ ఫంక్షన్ హాల్‌లో బిజెపి సీనియర్ నాయకులు ఏపీ రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ మాడపాకుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు, ఓబి సి జిల్లా అధ్యక్షులు దండు శ్రీనివాసులు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు తీగల సత్యవతి, ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు కూకట్ల నాగేశ్వరరావు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ వాజ్పేయి రాజనీతి ఆయన సుపరిపాలన ఆయన ప్రవేశపెట్టిన పథకాలు కార్గిల్ యుద్ధంలో ఆయన వ్యూహారచన గురి ంచి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉపాధ్యక్షులు తిండి నారాయణరెడ్డి పట్టణ అధ్యక్షులు వల్లభ వరపు అమరేశ్వరరావు, ఉన్నం శ్రీనివాసులు, కనితి నాగభూషణాచారి, శివకోటా చారి, కురంగి నాగేశ్వరరావు, పోతురాజు, వెంకటరామయ్య, బత్తుల శ్రీను, దొడ్డ వెంకటరామయ్య, సురేందర్ రెడ్డి, సుబ్బారెడ్డి, బచ్చు అనిల్, శరత్ కుమార్, వెంకటసుబ్బయ్య, మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బైరి నరేష్‌ని కలిసిన అంబేద్కర్ కాలనీ యూత్

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: జ్ఞాన గృహ సందర్శనలో భాగంగా ప్రముఖ సంఘ సంస్కర్త డాక్టర్ బైరి నరేష్ ఆదివారం మార్కాపురం విచ్చేసిన సందర్భంగా మీనా మసీదు దగ్గరలోని షేక్ చిన్న శావలి గ ృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ రిస్ట్ లు గొట్టిముక్కల యోహాన్ మాలపొలు శాంత కుమార్ తప్పెట్ల శీను సత్తెనపల్లి శీను పాడిబండ్ల ఆంటోనీ బైరి నరేష్‌ని ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. బైరి నరేష్ మాట్లాడుతూ సామాజిక చైతన్యం ఉన్నవారు నిరంతరం ప్రయాణించాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్ర అవగాహనతో ఉండాలని, సమస్యలు ఉన్న చోటికి వెంటనే స్పందించారని సూచించారు. రోజురోజుకి కులమత బేధాలు పెరిగిపోతున్నాయని, మానవత్వం తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. యువత దేశభక్తితో ఉండాలని బాధ్యతయుతంగా ఉండాలని కోరారు. ఈ ప్రాంతంలో ఉంటున్న విద్యావంతుల సేవలను వినియోగించుకోవాలి అని, చట్టాలను గౌరవిస్తూ ప్రజలను మేల్కొల్పడంలో ముందుండాలని కోరారు.

జనవరి 25న త్రిపురాంతకంలో నిర్వహించే రాజ్యాంగ పండుగ సదస్సుకు ప్రధాన వక్తగా బైరి నరేష్ ని ఆహ్వానించడం జరిగింది. ఆయన సానుకూలంగా స్పందించారు. సమాజంలోని మూఢనమ్మకాల నిర్మూలనకు బైరి నరేష్ దంపతులు చేస్తున్న క ృషిని పలువురు ప్రశంసించారు. స్వార్థం నిండిన సమాజంలో నిస్వార్థంగా సమాజాన్ని మేలుకొలుపుతున్న బైరి నరేష్ దంపతులు అందరికీ ఆదర్శం అని పలువురు అభినందించారు.




## ఉద్యోగులకు భద్రత పిఎఫ్

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఈ పి ఎఫ్ పథకం ఉద్యోగులకు భద్రత కల్పిస్తుందని గుంటూరు ఈ పి ఎఫ్ ఎనోర్స్మెంట్ అధికారి కె.రామక ృష? అన్నారు. ఉద్యోగులకు పి ఎఫ్ చెల్లిస్తున్న కర్లపాలెం హైవెండ్ హైస్కూల్ లోని ఉపాధ్యాయులకు పి ఎఫ్ పథకంపై అవగాహన కల్పించారు. ఈ సందరరేగా రామక ృష? మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గంలోని ప్రవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు తప్పనిసరిగా వారి విద్యాసంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికి ఈ పి ఎఫ్ అమలుచేయాలన్నారు. ఈ పి ఎఫ్ అమలు చేయని విద్యాసంస్థలపై చర్యలు తీసుకొంటామన్నారు. ఈ కార్యక్రమంలో హైవెండ్ హైస్కూల్ ఛైర్మన్ పెదమల్లు ఉదయచంద్రరావు, మేనేజింగ్ డైరెక్టర్ బొడ్డు సాయి మహేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు



## వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: జాతీయ వినియోగదారుల దినోత్సవం జరిపిన సందగా హైస్కూల్లో విద్యార్థి విద్యార్థులకు వ్యాసరచన పోటీ, డిజిటల్, న్యాయ పాలన ద్వారా సమర్థ సత్వర పరిష్కారం అనే విషయముపై వ్యాసరచన నిర్వర్తించారు. అందులో మొదటి ద్వితీయ బహుమతులు వచ్చిన వారికి మెమొంటోలు బాలికల ఉన్నత పాఠశాల గిద్దలూరు ప్రథమ బహుమతి - ఎన్ రమ్యశ్రీ -9 క్లాస్, ద్వితీయ బహుమతి - ఎల్ కరిష్మా -9 క్లాస్, బాయ్స్ ఉన్నత పాఠశాల కె.వెంకట రేవంత్, ఎస్.కె. ఎండీ. ఖుద్దుష్, సూర్య విద్యా నికేతన్ పాఠశాల పి.వి. చైత్ర, కె. హసీఫాలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు వినియోగదారుల సంఘ సభ్యులు అధ్యక్షులు వీరారెడ్డి, సెక్రటరీ వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ పిడతల రమేష్ రెడ్డి, కొండయ్య, వెంకటేశ్వర్లు. నాయబ్ రసూల్, సూరే శంకర్ రెడ్డి, జి.వి.ఎం.గుప్తా, వీర రాఘవరావు పాల్గొన్నారు.